అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

సంపుటి : 17 సంచిక : 281 | 22-11-2025 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

### ముర్ముకు స్వాగతం పలికి దర్శనం కల్పించిన టిటిడి



2 లో..

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్న రాష్ట్రపతి శుక్రవారం ఉదయమే దర్శనం చేసుకున్నా, ఆలయ మహాద్వారం వద్ద ఆమెకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు.

## త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ

- ఏటీసీలుగా 65 ఐటీఐ కళాశాలల మార్పు
- జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో డిప్యూటీ సీఎం


65 ఐటీఐ కళాశాలలను ఏటీసీలుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు.

2 లో..



## ట్రేడ్ లైసెన్స్ ఫీజులో మోసం

### అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు నోటీసులు




వార్త 2లో

## ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి కాలుష్యం

- మరింతగా క్షీణించినట్లు గుర్తింపు
- స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధింపు
- ప్రజలను హెచ్చరించిన అధికారులు



వార్త 2లో

ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలకు చేరుకుంది. పలు ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. గత నెల ఢిల్లీ - ఎన్‌సీఆర్ ప్రాంతాల్లోని 80 శాతం ఇళ్లలో విషపు గాలి కారణంగా కనీసం ఒక సభ్యుడు అనారోగ్యానికి గురైనట్లు సర్వేలు చెబుతున్నాయి.

## దుబాయ్ ఎయిర్ షోలో ప్రమాదం

### ప్రదర్శన సమయంలో కుప్పకూలిన తేజస్

న్యూఢిల్లీ అక్షరకలం ప్రతినిధి

దుబాయ్‌లో జరుగుతున్న ఎయిర్ షోలో ప్రమాదం చోటు చేసుకుంది. భారత్‌కు చెందిన తేజస్ యుద్ధ విమానం కూలిపోయింది. ఎయిర్ షోలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రదర్శన జరుగుతుండగా.. విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ వెంటనే పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా భయాందోళనకర వాతావరణం నెలకొంది. పైలట్ ప్రమాదం నుంచి బయటపడ్డాడా..? లేదా..? అన్నది స్పష్టంగా తెలియలేదు. కానీ, ప్రమాద తీవ్రతను చూస్తుంటే పైలట్ బతికే ఛాన్స్ లేదనే తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తువేళ

### తెలంగాణలో భారీగా ఐపిఎస్‌ల బదిలీ

వార్త 2లో

## అబద్ధాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

- గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలకు మేం దూరం
- ఉపాధి, ఉద్యోగాల కోసం పెట్టుబడుల వేట
- గతంలో ఇచ్చిన జీవోల ఆధారంగానే భూ కేటయింపులు
- ఎవ్వరికీ భూములు దోచిపెట్టే పరిస్థితి లేదు
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

వివరాలు 6 లో..



## బంగ్లాదేశ్‌లో భూ ప్రకంపనలు

పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో భారీ భూప్రకంపనలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై భూప్రకంపనల తీవ్రత 5.2 మాగ్నిట్యూడ్‌గా నమోదు అయింది. శుక్రవారం ఉదయం 10 గంటల 8 నిమిషాల ప్రాంతంలో ఘోరాశల్ దగ్గర భూప్రకంపనలు సంభవించాయి. యునైటెడ స్టేట్స్ జియోలాజికల్ సర్వే ప్రకారం.. నార్సింగ్డికి 14 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉంది.

## అల్ ఫలా యూనివర్శిటీ కార్యకలాపాలపై నిఘా

అల్ ఫలా యూనివర్శిటీ కార్యకలాపాలపై నిఘా కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్)ను ఏర్పాటు చేసినట్లు ఫరీదాబాద్ పోలీసులు శుక్రవారం తెలిపారు. ఇద్దరు అసిస్టెంట్ కమిషనర్స్ ఆఫ్ పోలీస్, ఇన్స్పెక్టర్ మరియు ఇద్దరు సబ్ ఇన్స్పెక్టర్లతో కూడిన సిట్‌యూనివర్శిటీ కార్యకలాపాలపై సమగ్ర నివేదికను రూపొందిస్తోందని అన్నారు.

వివరాలు 2 లో..

## ఎన్‌కౌంటర్లపై మావోల ఆగ్రహం

### 23న భారత్ బంద్‌కు పిలుపు

### అధికార ప్రతినిధి అభయ్ పేరిట లేఖ విడుదల

రాయపూర్, అక్షరకలం ప్రతినిధి

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, ఆ పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు పలువురిని పోలీసులు క్రూరంగా హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించారంటూ మావోయిస్టు పార్టీ ఆరోపించింది. అందుకు నిరసనగా నవంబర్ 23వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట శుక్రవారం లేఖ విడుదల చేసింది. పోలీసుల క్రూర హత్యకు నిరసనగా దేశ వ్యాప్తంగా బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు వివరించింది.



నవంబర్ 18వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అటవీ ప్రాంతం సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, ఆయన భార్య రాజేతో పాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలకు రంప చోడవరం ఏరియా ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించి.. ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని పువ్వర్తి గ్రామానికి తరలించారు. ఈ మృతదేహాలకు హిడ్మా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఏడాది మేలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌం టర్‌లో 28 మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత సంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ.. జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందడంతో.. నవంబర్ 23వ తేదీ ఆదివారం భారత్ బంద్‌కు పార్టీ పిలుపునిచ్చింది. నిర్మూలిస్తామని కేంద్రం ప్రకటించింది.

## స్పీకర్‌ను కలిసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిశారు. ఈ నెల 23 లోపు పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై వివరణ ఇవ్వాలని స్పీకర్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆయన కలిశారు. పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులకు సమాధానాలు ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 23వ తేదీలోగా సమాధానాలను అఫిడవిట్ రూపంలో స్పీకర్ కార్యాలయంలో అందజేయాలని వాటిలో సూచించారు. గత ఆగస్టులో ఫిర్యాదు లొచ్చిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. వారిలో దానం, కడియం మినహా మిగిలిన ఎనిమిది మంది తమ సమాధానాలను అఫిడవిట్ రూపంలో అసెంబ్లీ కార్యదర్శికి దాఖలు చేశారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తక్షణమే వివరణ ఇవ్వాలని కోరుతూ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ గురువారం మరోసారి నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే.



ఈ క్రమంలో శుక్రవారం ఉదయం స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలిశారు. ఈ నెల 23వ తేదీ లోపు ఫిరాయింపు ఆరోపణలపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో స్పీకర్ పేర్కొన్నారు. దీంతో వివరణ ఇచ్చేందుకు మరింత సమయం కావాలని స్పీకర్‌ను కడియం శ్రీహరి కోరారు. ఢిల్లీ నుండి రాగానే స్పీకర్‌ను దానం నాగేందర్ కలవనున్నారు. దానం నాగేందర్ మరింత సమయం కోరుతాడా లేదా రాజీనామా చేస్తాడా అనే అంశంపై సందిగ్ధత నెలకొంది.

# శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

## ముర్ముకు స్వాగతం పలికి దర్శనం కల్పించిన టీటీడి

**తిరుమల, అక్షరకలం ప్రతినిధి**

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్న రాష్ట్రపతి శుక్రవారం ఉదయమే దర్శనం చేసుకున్నా ఆలయ మహాద్వారం వద్ద ఆమెకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు ఆమెకు వేదాశీర్వచనాలిచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. రాష్ట్రపతికి స్వామివారి చిత్రపటాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అందించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆలయం నుంచి పద్మావతి అతిథి గృహానికి బయలుదేరారు. దారి మధ్యలో రాంభగీచ వసతిగృహం వద్ద వాహనం దిగి అక్కడి భక్తులతో మాట్లాడారు. వారికి చాక్లెట్లు కూడా పంచారు. రాష్ట్రపతి రాకతో తిరుమలలో భారీగా భద్రత కల్పించారు. ఆమెపర్యటించిన ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టారు. అయితే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల పర్యటనలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.. రాంభగీచ సర్కిల్ వద్ద ప్రోటోకాల్ పక్కన పెట్టేసి భక్తులను పలకరించారు రాష్ట్రపతి ముర్ము.. కాన్వాయ్ నుంచి దిగి రోడ్డు పక్కన నిలిచిఉన్న భక్తులను ప్రేమగా పలకరించిన రాష్ట్రపతి.. భక్తులతో కరచాలనం చేసి చా÷-లకెట్స్ పంపిణీ చేశారు.. ఇక, ఊహించని ఘటనతో భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.. అయితే, రాష్ట్రపతి అనూహ్యంగా కాన్వాయ్ దిగడంతో.. భద్రతా సిబ్బంది ఒక్కసారిగా అలర్ట్ అయ్యారు. రెండు రోజుల పర్యటన భాగంగా.. గురువారం తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. ఆ తర్వాత తిరుమల చేరుకుని శ్రీపద్మావతి విశ్రాంతి గృహంలో బస చేశారు.. ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు.. అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.

# ట్రేడ్ లైసెన్స్ ఫీజులో మోసం

## అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు నోటీసులు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

అన్నపూర్ణ స్టూడియో, రామానాయుడు స్టూడియోలకు జిహెచ్ఎంసి నోటీసులు జారీ చేసింది. ఇరు సంస్థలు ట్రేడ్ లైసెన్స్ ఫీజ్ తక్కువగా చెల్లిస్తున్నాయని, వ్యాపార విస్తీర్ణం తక్కువ చూపిస్తూ భారీగా ట్యాక్స్ ఎగవేస్తున్నట్లు జిహెచ్ఎంసి అధికారులు గుర్తించి శుక్రవారం నోటీసులిచ్చారు. పూర్తి స్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలంటూ జిహెచ్ఎంసి అధికారులు నోటీసులిచ్చారు. తెలుగు రాష్టాల్లో( పరిచయం అవసరం లేని అన్నపూర్ణ, రామానాయుడు సంస్థలు ట్యాక్స్ ఎగవేస్తున్నాయంటూ వార్తలు రావడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఇంతవరకు ఆ రెండు సంస్థల నుండి ఎలాంటి స్పందన రాలేదు. అన్నపూర్ణ స్టూడియో లక్షా 92 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వ్యాపారం చేస్తూ కేవలం 8 వేల100 చదరపు అడుగులకు మాత్రమే ట్యాక్స్ పే చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అన్నపూర్ణ స్టూడియో రూ. 11 లక్షల 52 లక్షలు ఫీజు చెల్లించాల్సి ఉండగా, కేవలం రూ.49 వేలు మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రామానాయుడు స్టూడియో 68 వేల చదరపు అడుగుల్లో వ్యాపారం చేస్తూ? కేవలం 19 వందల చదరపు అడుగులకు ట్యాక్స్ పే చేస్తోందని.. రూ. 2 లక్షల 73 వేలు చెల్లించాల్సిన రామానాయుడు స్టూడియోస్ కేవలం 7 వేల 600 మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

# బంగ్లాదేశ్‌లో భూ ప్రకంపనలు

## కోల్‌కతా పరిసరాల్లోనూ ప్రభావం

**ఢాకా, అక్షరకలం ప్రతినిధి**

పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో భారీ భూప్రకంపనలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై భూప్రకంపనల తీవ్రత 5.2 మాగ్నిట్యూడ్‌గా నమోదు అయింది. శుక్రవారం ఉదయం 10 గంటల 8 నిమిషాల ప్రాంతంలో ఘోరాశల్ దగ్గర భూప్రకంపనలు సంభవించాయి. యునైటెడ స్టేట్స్ జియోలాజికల్ సర్వే ప్రకారం.. నార్సింగ్డికి 14 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉంది. ఇక, బంగ్లాదేశ్‌లో భూకంపం రావటంతో కోల్‌కతాతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించింది. ఇళ్లలోని ఫ్యాన్లతో పాటు ఇతర వస్తువులు అటు, ఇటు ఊగాయి. దీంతో జనం భయపడిపోయారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. పెద్ద సంఖ్యలో జనం వీధుల్లోకి వచ్చి చేరారు. అయితే, భూ ప్రకంపనల కారణంగా ఎవరైనా చనిపోయారా? లేక గాయాలు అయ్యాయా? అన్న దానిపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. భూ ప్రకంపనలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియ రావాల్సి ఉంది.బంగ్లాదేశ్‌లో భూ ప్రకంపనలకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఓ వీడియోలో ఢాకాలోని బద్దా లింక్ రోడ్ ఏరియాలోని ప్రజలు పెద్ద సంఖ్యలో వీధిలోకి వచ్చి నిలబడ్డారు. పక్కన ఉన్న అపార్ట్‌మెంట్స్ స్వల్పంగా కంపిస్తూ ఉన్నాయి. జనం భయంభయంగా అటు, ఇటు చూస్తూ ఉన్నారు. కొంతమంది వాటిని వీడియో తీస్తూ ఉన్నారు.

# అల్ ఫలా యూనివర్శిటీ కార్యకలాపాలపై నిఘా

## ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఏర్పాటు చేస్తూ ఆదేశం

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

అల్ ఫలా యూనివర్శిటీ కార్యకలాపాలపై నిఘా కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్)ను ఏర్పాటు చేసినట్లు ఫరీదాబాద్ పోలీసులు శుక్రవారం తెలిపారు. ఇద్దరు అసిస్టెంట్ కమిషనర్స్ ఆఫ్ పోలీస్, ఇన్‌స్పెక్టర్ మరియు ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లతో కూడిన సిట్‌యూనివర్శిటీ కార్యకలాపాలపై సమగ్ర నివేదికను రూపొందిస్తోందని అన్నారు. ఫరీదాబాద్‌లోని అల్ ఫలా యూనివర్శిటీ వ్యవహారాలను దర్యాప్తు చేయడానికి సిట్‌ను ఏర్పాటు చేశామని, అన్ని అంశాలను పరిశీలిస్తున్నామని ఫరీదాబాద్ పోలీస్ ప్రతినిధి తెలిపారు. ఈ కేసుకు సంబంధించి యూనివర్శిటీకి చెందిన పలువురు వైద్యులను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.ర్యాప్తు సంస్థలు క్యాబ్ డ్రైవర్, మతాధికారి, ఉర్దూ ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. క్యాబ్ డ్రైవర్ ధౌజ్ గ్రామానికి చెందినవారు కాగా, మిగిలిన ఇద్దరు నుహ్ జిల్లాకు చెందిన వారని పేర్కొన్నాయి. సోహ్నా సమీపంలోని రాయ్‌పూర్ గ్రామంలోని షాహిజామా మసీదు నుండి వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి.

# స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తువేళ

## తెలంగాణలో భారీగా ఐపిఎస్‌ల బదిలీ

## పలు జిల్లాలకు కొత్త ఎస్పీల నియామకం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్దంచేస్తున్న వేళ ప్రభుత్వం భారీ ఎత్తున పోలీస్ అధికారులను బదిలీ చేసింది. పలు జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. డిసెంబర్‌లో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నోటిఫికేషన్ వస్తే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. దీంతో ముందుగానే ప్రభుత్వం ఐపిఎస్‌లను బదిలీ చేసినట్లు అర్థం అవుతోంది. ప్రస్తుతం ఉన్న వారిలో చాలామందిని బదిలీ చేసింది. ఈ క్రమంలో మొత్తం 32 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ డీజీగా జయేంద్రసింగ్ చౌహాన్, సీఐడీ డీజీగా పరిమళ హన నూతన్ జాకబ్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన్ మైలబత్తుల, మహేశ్వరం జోన్ డీసీపీగా కే నారాయణ రెడ్డి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పీవీ పద్మజలు నియమితులయ్యారు. ఇక నాగర్‌కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్, హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ప్రభాకర్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖిత, టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా గిరిధర్, వికారాబాద్ ఎస్పీగా స్నేహా మిశ్రా బదిలి అయ్యారు.

# ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి కాలుష్యం

## మరింతగా క్షీణించినట్లు గుర్తింపు

## స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధింపు

## ప్రజలను హెచ్చరించిన అధికారులు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**



ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలకు చేరుకుంది. పలు ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. గత నెల ఢిల్లీ - ఎన్‌సీఆర్ ప్రాంతాల్లోని 80 శాతం ఇళ్లలో విషపు గాలి కారణంగా కనీసం ఒక సభ్యుడు అనారోగ్యానికి గురైనట్లు సర్వేలు చెబుతున్నాయి. గాలి కాలుష్యం కారణంగా ప్రజల ఆయుర్దాయంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కూడా పూర్తి స్థాయిలో ప్రజలకు రక్షణ లభించటం లేదు. మాస్కులు, ఎయిర్ ప్యూర్గి÷యైర్లు కొంత మేరకు మాత్రమే రక్షణ ఇస్తాయని, కాలుష్యాన్ని



నియంత్రించడానికి పాలసీలో మార్పులు రావాలని వైద్యులు సూచిస్తున్నారు. కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధించింది. ఢిల్లీలో కాలుష్యం పెరుగుతుండటంతో స్పోర్ట్స్ యాక్టివిటీస్ ఆపేయాలని రెండు రోజుల క్రితం దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం అయింది. సాధారణంగా ఢిల్లీలోని స్కూల్స్ చలికాలంలో స్పోర్ట్స్ మీట్స్ కండక్ట్ చేస్తూ ఉంటాయి. కాలుష్యం పెరగటంతో నవంబర్, డిసెంబర్ నెలలో నిర్వహించే క్రీడలను నిర్వహించొద్దని ఢిల్లీ ప్రభుత్వం స్కూళ్లను ఆదేశించింది. ఇకపోతే ఢిల్లీలో గాలి నాణ్యతలు క్షీణించాయి. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ప్రమాదకర స్థాయిలో గాలి నాణ్యతలు నమోద్యాయి. దీంతో ఆ గాలి ప్రాణాంతకంగా మారుతుందని పలువురు నిపుణులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో 80 శాతం నివాసితులు గాలి నాణ్యతలు క్షీణించడం వల్ల అనారోగ్యాలపాలవు తున్నారు. కనీసం కుటుంబంలో ఒక్కరైనా శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని పలు సర్వేలు వెల్లడించాయి. మాస్కులు, ఎయిర్ ప్యూర్గి÷యైర్లు కొంత రక్షిస్తున్నప్పటికీ.. ఈ సమస్యను పరిష్కరించడానికి ఏడాది పొడవునా కచ్చితమైన విధాన మార్పు అవసరమని వైద్యులు సూచించారు. శుక్రవారం ఉదయం 9 గంటల సమయానికి ఎక్యూఐ 370 స్థాయి వద్ద నమోదైంది. దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెరీపూర్ కేటగిరీలో వర్గీకరించింది. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ఎక్యూఐ తీవ్ర స్థాయిలో నమోదైంది. చాందినీ చౌక్, ఆనంద్ విహార్, ముండ్కా, బవానా, నరేలా, డిటియు- వజీర్‌పూర్‌లలో 400కి పైగా ఎక్యూఐ నమోదైంది. 18 పర్యవేక్షణా కేంద్రాల్లో 400 పైగానే ఎక్యూఐ నమోదైంది. గత కొన్ని రోజుల్లోనే కాకుండా.. వచ్చే వారంలో ఆరు రోజులు కూడా తీవ్ర ప్రమాదకర స్థాయిలోనే గాలి నాణ్యతలు నమోదయ్యే అవకాశం ఉందని భూశాస్త్రాల మంత్రిత్వశాఖ అంచనా వేసింది. గాలి కదలికలు సరిగ్గా లేకపోవడం, శీతాకాలం కారణంగా గాలి నాణ్యతలు ప్రమాదకర స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఢిల్లీలో గాలి ఎంత కాలుష్యంగా ఉందో నెట్టింట వైరల్ అవుతున్న ఫొటోలే నిదర్శనం. దేశ రాజధానిలో వాయు కాలుష్యం పెరిగిపోవటానికి పంట వ్యర్థాలను తగలబెట్టడం ప్రధాన కారణం అవుతోంది. ఢిల్లీ చుట్టు పక్కల ఉండే రాష్ట్రాల ప్రజలు పెద్ద సంఖ్యలో పంట వ్యర్థాలను తగలబెడుతూ ఉన్నారు. దాని కారణంగా ఢిల్లీలో కాలుష్యం పెరుగుతోంది. అధికారులు పోలీస్ కేసులు నమోదు చేస్తున్నా.. భార్గ÷న్లు వేస్తున్నా కూడా రైతులు మారటం లేదు. పంట వ్యర్థాలను కాలుస్తూనే ఉన్నారు.

# త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ

## ఏటీసీలుగా 65 ఐటీఐ కళాశాలల మార్పు

## జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో డిప్యూటీ సీఎం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



65 ఐటీఐ కళాశాలలను ఏటీసీలుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని




జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జేఎన్‌టీయూ ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని.. ఇది దేశానికి,





ముఖ్యంగా తెలంగాణకు గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంజనీర్లను తయారు చేసే శక్తివంతమైన దేశ ఇంజిన్ అని ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభ ప్రపంచానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును నిర్మించే పెట్టుబడని విద్యార్థులకు భట్టి విక్రమార్క సందేశం ఇచ్చారు. ఉద్యోగాలు వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగాలని సూచించారు. మొదటి 60 ఏళ్ల కంటే, వచ్చే 60 ఏళ్లు మరింత మహోన్నతంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు.

## అంతరిక్ష ప్రయాణమే సులువు

### బెంగళూరు రోడ్లు, ట్రాఫిక్‌పై శుభాంశు శుక్లా వ్యాఖ్యలు

### వైరల్‌లగా మారి నెట్టింటో పెద్ద ఎత్తు చర్చ

**బెంగళూరు,**

బెంగళూరులో రోడ్ల దుస్థితి , ట్రాఫిక్ సమస్యలపై విమర్శల వర్షం కొనసాగుతూనే ఉన్నది. బయోకాన్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాస్ వంటి ప్రముఖులు కూడా ఈ సమస్యలను లేవనెత్తారు. ఇక ఆన్‌లైన్ ట్రక్కింగ్ స్టార్టప్ బ్లాక్‌బక్ సీఈవో రాజేశ్ యాబాజీ ఏకంగా తమ ఆఫీస్‌ను బెంగళూరు నుంచి మార్చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ జాబితాలో వ్యోమగామి శుభాన్షు శుక్లా కూడా చేరారు. అంతరిక్షంలో ప్రయాణించ డమే తేలిక..అంటూ బెంగళూరు ట్రాఫిక్‌పై వ్యోమగామి శుభాన్షు శుక్లా కామెంట్ చేశారు. అంతరిక్షయానంపై తాను చేసే ప్రసంగ సమయంతో పోలిస్తే బెంగళూరు రహదారులపై ప్రయాణం మూడు రెట్లు అధికమని వ్యోమగామి శుభాన్షు శుక్లా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారయి. గురువారం బెంగళూరు టెక్నాలజీ సమ్మిట్ లో 'ఫ్యూచర్ మేకర్స్ కాంక్లేవ్'కు హాజరయ్యే క్రమంలో మారతహళ్లి నుంచి మూడు గంటలపాటు ప్రయాణం చేయాల్సి వచ్చిందని శుక్లా పేర్కొన్నారు. ఇందులో మూడో వంతు సమయంలోనే తాను ప్రసంగాన్ని పూర్తి చేశానన్నారు. గత జూన్‌లో 'యాగ్జియం మిషన్' ద్వారా చేపట్టిన అంతరిక్ష ప్రయాణంపై ఆయన మాట్లాడుతూ అంతరిక్షంలో అడుగుపెట్టాక మన గుండెపై మోటారు వాహనం ప్రయాణించినట్లు ఉంటుందన్నారు. అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు కనీసం వారం రోజులు పడుతుందని వివరించారు. భూమికి వచ్చాక రెండు వారాలపాటు మన శరీరం అదుపు తప్పే ఉంటుందని తన అనుభవాన్ని వివరించారు. ఈ ప్రయాణం భారతీయ అంతరిక్ష విజయానికి ప్రతీక అని తెలిశాక గర్వంగా ఉందన్నారు. మనకు, మన అంతరిక్ష ప్రగతికి హద్దుల్లేవని ప్రకటించారు. అంతరిక్షం నుంచి భారతదేశం ఎలా కనపడుతుందో శుభాన్షు వీడియో రూపంలో చూపారు. ఈ సందర్భంగా ఆయన బెంగళూరు రోడ్లు, ట్రాఫిక్ సమస్యపైనా చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి. దేశ ఐటీ రాజధానిలో జరిగిన బెంగళూరు టెక్నాలజీ సమ్మిట్ లో 'ఫ్యూచర్ మేకర్స్ కాంక్లేవ్'కు శుభాన్షు శుక్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు తాను మారతహళ్లి నుంచి ఎగ్జిబిషన్ సెంటర్‌కు మూడు గంటలు ప్రయాణం చేయాల్సి వచ్చింది. ఇందులో మూడో వంతు సమయంలో నే తాను ప్రసంగాన్ని పూర్తి చేశానంటూ వ్యాఖ్యానించారు. మారతహళ్లి నుంచి బీఈఎస్ వేదిక అయిన బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు మధ్య 34 కిలోమీటర్ల దూరం ఉంటుంది. సాధారణంగా ఒక గంటలో ప్రయాణించవచ్చు.

## గవర్నర్లకు గడువు ఉండాల్సిందే

### అవసరమైతే రాజ్యాంగ సవరణ చేయాలి

### సుప్రీం తీర్పుపై తమిళనాడు సిఎం స్టాలిన్ వ్యాఖ్య

**చెన్నై,**

శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి,గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని సుప్రీం కోర్టు స్పష్టం చేయడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. బిల్లులపై నిర్ణయం తీసుకునేలా గవర్నర్లకు



గడువు విధించే విధంగా రాజ్యాంగంలో సవరణలు తెచ్చేవరకు తమ పోరాటం ఆపబోమని వెల్లడించారు. ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన అభిప్రాయం.. ఏప్రిల్ 8 నాటి తీర్పును (తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్) ప్రభావితం చేయలేదు. వాస్తవానికి ఎన్నికైన ప్రభుత్వం డ్రైవర్ సీటులో ఉండాలని, రాష్ట్రంలో రెండు పాలక వర్గాలు ఉండకూడదని సుప్రీం తీర్పు పునరుద్ఘాటించింది. బిల్లులను పక్కన పడేసేలా వీటో అధికారం చూపే అవకాశం గవర్నర్లకు ఉండదు. బిల్లులను నిలిపివేసే అధికారం వారికి లేదు. రాష్ట్ర హక్కులు, సమాఖ్యవాదం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళనాడు గవర్నర్ బిల్లులను నిరవధికంగా నిలిపివేయడాన్ని సవాల్‌చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం ఏప్రిల్ 8న నిర్ణయం వెలువరించింది. ఆ తీర్పు రాష్ట్రపతి, గవర్నర్ అధికారాల్లో జోక్యం చేసుకున్నట్లుగా ఉండటంతో మే 13న ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము 14 ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. ఈ నేపథ్యంలోనే సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం గురువారం కీలక తీర్పు వెలువరించింది. బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని రాజ్యాంగ ధర్మాసనం తెలిపింది. అయితే తమ వద్దకు వచ్చిన బిల్లులను గవర్నర్లు అకారణంగా, నిరవధికంగా నిలిపివేయడం తగదని, సహేతుక సమయంలోగా నిర్ణయం తీసుకోవాలని సూచి ంచింది. అందుకు రాజ్యాంగ సవరణ అవసరమని ఇప్పుడు సిఎం స్టాలిన్ అభిప్రాయపడ్డారు.

## రాయపూర్‌లో మూడ్రోజుల పాటు డిజిపిల సమావేశం

### హాజరవుతున్న ప్రధాని మోడీ, అమిత్ షాల హాజరు

**రాయపూర్,**

ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో ఈ నెల 28 నుంచి 30 వరకు అన్ని రాష్ట్రాల డీజీపీల సమావేశం జరగనున్నది. ఈ సమావేశానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో అన్ని రాష్ట్రాల డీజీపీలు, ఐజీలు, సీనియర్ అధికారులు పాల్గొంటారు. ఈ వార్షిక సమావేశంలో ప్రధానంగా ఆపరేషన్ కగార్ పురోగతి, ఉగ్రవాద దాడుల నిరోధక వ్యూహాలు ప్రధాన అజెండాగా ఉండనున్నాయని తెలిసింది. మావోయిస్టుల లొంగుబాట్లు, వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని, కేంద్ర హోంమంత్రి హాజరవుతుండటంతో సమావేశానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే కేంద్రం, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ప్రత్యేక కమాండోలు, సీఆర్‌పీఎఫ్, ఎన్ఐఏ, ఐబీ బృందాలు రాయ్‌పూర్ చేరుకుని వ్యూహాత్మక భద్రతా ప్రణాళికను అమలు చేస్తున్నాయి. ఈ సమావేశానికి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ డీజీ విజయ్‌కుమార్, ఎస్ఐబీ చీఫ్ సుమతి తదితరులు హాజరుకానున్నారు. శాటిలైట్ నిఘా, డ్రోన్ పెట్రోలింగ్, గ్రౌండ్ ఆపరేషన్స్ ను మరింత సమర్థవంతంగా మార్చడంపై కీలక నిర్ణయాలు తీసుకుంటారని అధికారవర్గాలు చెప్తున్నాయి. ఇటీవలి వరుస ఎన్‌కౌంటర్లు, హిడ్మా తదితరుల హతం తరవాత దీనికి ప్రత్యేకత ఏర్పడింది.



# నిఖత్ జరీన్ పోలీస్ శాఖకు గర్వకారణం

### గోల్డ్ మెడల్ సాధించినందుకు డిజిపి అభినందనలు

**హైదరాబాద్**

ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల తెలంగాణ డీజీపీ బీ. శివధర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ స్పెషల్ పోలీస్ డీఎస్పీ నిఖత్ జరీన్‌ను అభినందించారు. మహిళల 51 కేజీల ఫైనల్స్‌లో తన ప్రత్యర్థిపై 5–0 తేడాతో ఘన విజయం సాధించడం ఆమె సామర్థ్యానికి, అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. 'గోల్డ్ మెడల్ సాధించి తెలంగాణ పోలీస్



శాఖకు గర్వకారణంగా నిలిచిన నిఖత్ జరీన్‌ను అభినందిస్తున్నాను. క్రీడల్లో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పిన నిఖత్ విజయం ఇతర క్రీడాకారులకు ఆదర్శం' అని పేర్కొన్నారు. తెలంగాణ పోలీస్ కుటుంబం తరఫున నిఖత్ జరీన్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డీజీపీ ఆకాంక్షించారు. ఇదిలావుంటే సీఐడీ విభాగంలో నేర విశ్లేషణ, సాంకేతికత కోసం క్రైమ్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ఎనాలసిస్ పేరుతో ప్రత్యేక వింగ్‌ను ఏర్పాటు చేసినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎంపిక చేసిన జిల్లాల్లో 'సేఫ్ విలేజ్' కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్రంలోని పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తీవ్రమైన నేరాలు, ఆర్థిక నేరాలు, బాలలకు సంబంధించిన నేరాలపై లోతుగా చర్చించారు. రాష్ట్రంలోని ఏడు జిల్లాల పరిధిలో 'సేఫ్ విలేజ్ ప్రోగ్రాం'ను విస్తృతంగా నిర్వహించనున్నట్టు తెలిపారు.

# ఇంటికి "సారె"

### జిల్లావ్యాప్తంగా కావలసిన చీరలు 4.34 లక్షలు

### జిల్లాకు చేరుకున్నది 3.50 లక్షలు

### నేడు రానున్న మరో 84 వేల చీరలు

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా నేడు చీరల పంపిణీ

### ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

### రెండు రోజుల్లో చీరల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

ఆడబిడ్డలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి సర్వం సిద్ధమైంది. తొలిదశలో గ్రామీణ ప్రాంతాల మహిళలందరికీ ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన ఒక్కో సారె అందించ నున్నారు. పట్టణ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా (మార్చి 1 నుంచి 8 వరకు) పంపిణీ చేయనున్నారు. మహిళా స్వయం సహాయక సభ్యులకే కాకుండా 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర అందించ డానికి కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే జిల్లాకు చీరలు రాగా గోదాముల్లో భద్రపరిచారు.


### జియో ట్యాగింగ్ తో అనుసంధానం....

జిల్లావ్యాప్తంగా 33 మండలాల్లో 4.34 లక్షల చీరలు అందించాల్సి ఉంది. ప్రస్తుతం 3.50 లక్షల చీరలు సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన 84 వేల చీరలు నేడు రానున్నాయని అధికారులు చెబుతున్నారు. గ్రామీణ స్థాయి మహిళలకు కమ్యూనిటీ కోఆర్డినేటర్, గ్రామదీపికలు,విలేజ్ ఆర్గనైజర్ ప్రతి ఇంటికి వెళ్లి చీరలను అందించి జియో ట్యాగింగ్ అనుసంధానం చేస్తారు. ప్రతి మహిళ వివరాలను మొబైల్ యాప్లో ఫొటో, గుర్తింపు నంబరు, సంతకంతో పక్కాగా నమోదు చేస్తారు. ప్రతి నియోజకవర్గంలో ఆర్డీఓ స్థాయి అధికారి పర్యవేక్షిస్తారు. చీరల పంపిణీ పండగ వాతావరణంలో జరిగేలా డిసెంబరు 9 నాటికి ప్రతి మహిళకు అందించేలా అధికారులు చర్యలు చేపట్టనున్నారు. జిల్లాలోని గోదముల్లో చీరలు సిద్ధంగా ఉన్నాయి. ఆయా మండల కేంద్రాల్లో వీటిని పంపిణీ చేస్తారు. మిగిలిన మహిళలకు విడతల వారీగా వస్తాయి. ఆధార్ కార్డు జిరాక్స్, ముఖ గుర్తింపు తీసుకొని వీటిని అందజేస్తారు.

### సోమవారం లోగా పూర్తి చేయాలి........

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారంలో గా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పై శుక్రవారం సాయంత్రం ఆమె టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 22 న జిల్లా కేంద్రంతో







పాటు, నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాలలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, ఆదివారం, సోమవారం రెండు రోజుల్లో గ్రామస్థాయిలో చీరల పంపిణీ పూర్తి చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించినందున ఆ మేరకు చర్యలు తీసుకోవాలని, వైట్ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలను పంపిణీ చేయాలన్నారు. గ్రామస్థాయిలో చీరల పంపిణీకి పంచాయతీ కార్యదర్శి జిల్లా కలెక్టర్ నామిని గా ఉంటారని, గ్రామ సమాఖ్య, విఓఓబి సభ్యులుగా ఉంటారని, ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని చీరల పంపిణీ చేపట్టాలని, చీరలు పొందిన ప్రతి ఒక్కరి నుండి చీరను తీసుకున్నట్టు ఆక్విటెన్స్ తీసుకోవాలని ఆదేశించారు. చీరల పంపిణీ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే చీరల పంపిణీకి స్థానిక శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పిలవాలని, అలాగే మండల స్థాయిలో సైతం సంబంధిత ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని చెప్పారు. ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ లో భాగంగా జిల్లా స్థాయి కార్యక్రమాన్ని శనివారం ఉదయాదిత్య భవన్లో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని, వారి చేతుల మీదుగా చీరల పంపిణీ ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆమె అధికారులను ఆదేశించారు. కాగా నల్గొండ జిల్లాలో ఇందిర మహిళల శక్తి చీరల పంపిణీలో భాగంగా 4 లక్షల ముప్పై నాలుగు వేల చీరలు అవసరం కాగా, ఇప్పటివరకు ప్రభుత్వం నుండి మూడు లక్షల 50 వేల చీరలు జిల్లాకు వచ్చాయి. తక్కిన 84 వేల చీరలు శనివారం జిల్లా కేంద్రానికి రానున్నాయి. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డిలు మాట్లాడారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు, మండలాల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గాల ఇన్చార్జ్ అధికారులు డీపీఎంలు, ఏపీఎంలు హాజరయ్యారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# రాజకీయమంటే హంగామా చేయడమా !

**రాజకీయాలు పూర్తిగా కలుషితమయ్యాయి. నేరచరిత్ర ఉన్నవారు కూడా హంగామా చేస్తున్నారు. కోర్టులో కేసుకు హాజరు కావడం కోసం హంగామా చేయడం దారుణం కాక మరోటి కాదు. దానికోసం పోలీసులు హైరానా పడడం, భారీగా బందోబస్తు ఏర్పాటు చేయడం పరిపాటిగా మారింది. వీరికోసం ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీస్ సిబ్బంది సమయాన్ని, శక్తిని వృధా చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో సిబిఐ కోర్టుకు హాజరయ్యేందుకు వచ్చిన జగన్ యధావిధిగా తన మార్క్ హంగామాతో వచ్చారు. పదినిముషాల పాటు కోర్టులో హాజరు కావడానికి మందీబార్బలంతో రావడం, ఇతరులకు అసౌకర్యం కలిగించడం, ఆయన గారి కోసం పోలీసులు నానా హడావిడి చేయడం, రక్షణ కోసం అంటూ జనాన్ని రోడ్డుమీది నుంచి తరిమెయ్యడం లాంటివి చూశాం. గరువారం హైదరాబాద్‌లో జగన్ చేసిన హంగామా చూశాక ఇలాంటి నేతలను ఎన్నకుందుకు ప్రజలు సిగ్గుపడాలి. మన ఓట్లతో వీరు ఊరేగడమేంటని ఆలోచన చేయాలి. జగన్ ఎన్నికయ్యాక ఇప్పటి వరకు అసెంబ్లీకి రావడం లేదు.**

అలాగే ప్రతిపక్షనేత హోదా ఇస్తేనే వస్తానని మొండి కేశారు. ఇక విశాఖ వచ్చినా, గుంటూరుకు వెళ్లినా ఇదే రకంగా హంగామా చేశారు. ఆయన ర్యాలీగా వచ్చే తోవలో ప్రాణాలు పోగ్గొట్టుకుంటే మాకేంది అన్న రీతిలో జగన్ అహంకారంగా సాగుతున్నారు.



ఇకపోతే గతంలో కెటిఆర్ కూడా ఒకటి రెండు సందర్భాల్లో ఇలాగే చేశారు. ఇ- కార్ రేసులో విచారణకు వచ్చిన ప్పుడు, మరో సందర్భంలో ఇలా చేశారు. భారీ కాన్వాయ్‌లతో రావడం, హంగామా చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. కోర్టులు ఆంక్షలు విధిస్తే తప్ప వీరు ర్యాలీలు ఆపేలా లేరు. కనీసం కోర్టుకు విచారణకోసం వచ్చే సందర్భంలో అయినా కోర్టులే ఆంక్షలు విధిస్తే మంచిందని ప్రజలు కోరుకుంటున్నారు. అధికారంలో ఉండగా అడ్డదిడ్డంగా సంపాదించడం, ప్రజలను పురుగుల్లా చూడడం, ఓట్ల కోసం దండాలు పెట్టడం, పీఠమెక్కగానే హంగామాలు చేయడం భారత రాజకీయాల్లో పరిపాటిగా మారింది. ప్రజలే దీనిగురించి ఆలోచించాలి. ఇలాంటి వారిని రాజకీయాలకు దూరం పెట్టాలి. అధికారంలో ఉంటే తమంత గొప్పవారు లేరని భావించడం,అధికారం పోయాక, అధికారంలో ఉన్నవారిని విమర్శించడం ఇప్పుడు కొత్త తరం రాజకీయాలు చూస్తున్నాం. ప్రత్యర్థులను వేధించడమే అధికారం పరమావధి అన్నట్టుగా తెలుగునాట రాజకీయాలను మార్చిన ఘనత కేసీఆర్, జగన్‌రెడ్డిలకు దక్కింది. ఓటుకునోటు కేసులో పట్టుకుని జైలులో వేసిన రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కావడాన్ని కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ కారణంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్,హరీష్ రావులు ఒంటికాలి మీద లేస్తున్నారు. అసభ్యంగా వాడు, వీడు అని సంబోధిస్తున్నారు. జగన్ కూడా అప్పుడే ఎపిలో అంతా అయిపోయిందన్న భావనలో మాట్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వం దారుణంగా ఉందని రంకెలు వేస్తున్నారు. ఇలాంటి జగన్,కేసీఆర్‌లనే ప్రజలు మట్టికరిపించారని మరచి మాట్లాడుతున్నారు. ఇకపోతే ఏం జరుగుతుందో తెలుసుకోకుండా అటు జగన్, ఇటు కెటిఆర్ అర్జంటుగా గద్దెమీద ఊర్చోవాలన్న తొందరలో ఏదిపడితే అది మాట్లాడేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎవరు పడితే వాళ్లు, ఏదిపడితే అది వాగుతున్నారు. తమచేతిలో సోషల్ మీడియా ఉందన్న గర్వంతో ఇష్టానుసారం పోస్టులు పెడుతున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత వీరిద్దరూ సోషల్ మీడియాపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. బలమైన సోషల్ మీడియా సైన్యాన్ని ఏర్పాటు చేసుకుంటే ఎన్నికల్లో గెలిచిపోవచ్చునని, అలా లేనందునే గత ఎన్నికల్లో ఓడిపోయా మని కేటీఆర్ గతంలో ఓ సందర్భంలో అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌కు బలమైన సోషల్ మీడియా సైన్యం ఉండి కూడా గత ఎన్నికల్లో ఓటమిని తప్పించుకోలేదు. తాను చేసిందంతా ప్రజల మంచికోసమే అన్న భ్రమలో బటన్ నొక్కుతూ పోయారు. ఇప్పుడేమో ర్యాలీలు, హంగామాలతో మళ్లీ తన ప్రతాపం చాటుతున్నారు. ప్రజల్ని తక్కువ అంచనా వేయడం వల్లే తాము ఓడిపోయామని ఈ రెండు పార్టీల వాళ్లు ఇంకా గుర్తిచడం లేదు. తాము అధికారంలో ఉంటే అంతా సవ్యంగా ఉందని, ఇతరులు అధికారంలో ఉంటే సర్వనాశనం అయిపోతోందని ఎపిలో జగన్, తెలంగాణలో కెటిఆర్ భావిస్తున్నారు. కెసిఆర్ ఉన్నప్పుడే తెలంగాణ బాగుండేదని, ఇప్పుడు ప్రమాదంలో పడిందని కెటిఆర్ నిరంతరంగా ప్రచారం చేయించు కుంటున్నారు. జగన్ అనుయాయులు కూడా ఇదే తరహాలో మీడియా సమావేశాలు పెట్టివాపోతున్నారు. మధ్యలో తెలంగాణ సెంటిమెంట్‌తో బిఆర్ఎస్ నేతలు మళ్లీ తమ రాజకీయ పాచికలు వేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత కూడా కొంత కాలంపాటు ఇదే సెంటిమెంట్‌ను రగిలించి బీఆర్ఎస్ రాజకీయంగా లాభపడింది. అధికారం పోవడంతో ఈ ఇద్దరు నేతలు సొంత మీడియాలో అసత్య కథనాలు, అబద్దాలను ప్రచారం చేసుకుంటున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎవరేమిటో తెలుసు. అందుకే జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ బోల్తాపడింది. బిజెపి కూడా అతిగా ఊహించుకుని బొక్కబోర్లా పడింది. ఇవన్నీ ఒక ఎత్తయితే హంగామా రాజకీయాలను రాజకీయ పార్టీల నేతలు మానుకోవాలి. ప్రజలను పరామర్శించ డానికి హంగామా అవసరం లేదు. కోర్టుకు హాజరయినప్పుడు కూడా మందీమార్బలంతో ర్యాలీలు అవసరం లేదు. ఈ విషయాలు అన్ని పార్టీలకు అవసరం. అధికారంలో ఉన్నా, లేకపోయిన పార్టీలు ఈ సూత్రాన్ని పాటించాలి. తమ బలప్రదర్శన కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దు. తమను ఆదరించి అక్కున చేర్చుకున్న వాళ్లే ఎన్నికల్లో ఎందుకు తిరస్కరించారో ఓడిన ప్రతి నాయకుడు తెలుసుకోవాలి. గుణపాఠం నేర్చుకోవాలి. ఓడిపోతే ఎదుటి పార్టీ వారిపై నెపం నెట్టి తప్పించుకోవడం రాజకీయ లక్షణం కాదని గుర్తించాలి. తెలంగాణలో తమకు తిరుగులేదని భావించిన బీఆర్ఎస్‌కు ఈ దుస్థితి ఎందుకు ఏర్పడిందో, ఎపిలో బటన్లు నొక్కినా ఎందుకు ప్రజలు తిరస్కరించారో గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకొంటేనే ఈ రెండు పార్టీలకు మనుగడ ఉంటుంది.అహంకారపూరిత పోకడలను సమాజం హర్షించదని ప్రతి రాజకీయ నేతా గుర్తించాలి.

## మళ్లీ తుపాన్ హెచ్చరికలు

### అప్రమత్తం అయిన ప్రభుత్వం

**అమరావతి,**

ఉపరితల ఆవర్తన ప్రభావంతో శనివారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ గురువారం అమరావతిలో వెల్లడించింది. ఇది పశ్చిమ -వాయువ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఆ తదుపరి 48 గంటల్లో ఇది పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణిస్తూ నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడేందుకు అవకాశం ఉందని పేర్కొంది. దీంతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అత్యవసర సహాయం కోసం.. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 42 50101 సంప్రదించాలని రైతులకు విపత్తుల నిర్వహణ సంస్థ విజ్ఞప్తి చేసింది. ఇక శుక్రవారం ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వివరించింది. ఈ నేపథ్యంలో నవంబర్ 27 నుంచి 29వ తేదీ వరకు అంటే.. గురు, శుక్రు, శనివారాల్లో.. కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వరి కోతల నేపథ్యంలో రైతులు ముందుగానే వ్యవసాయ పనుల్లో తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. అలాగే పండిన ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని స్పష్టం చేసింది.

## కాంగ్రెస్ గెలిచినా..బాబు గెలిచినా కాపుల చలవే

**గుంటూరు,**

1989లో కాంగ్రెస్ గెలవడానికి, 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు సీఎం కావడానికి కాపులే కారణం అని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. కాపులు సీఎం అయినా, కాకపోయినా.. ముఖ్యమంత్రిగా ఎవరు ఉండాలన్నది అప్పుడప్పుడు నిర్ణయిస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో రేపల్లెలో కాపు అభ్యర్థి పోటీలో ఉండాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు. తాను మాత్రం రేపల్లెకు వచ్చే అవకాశం లేదని స్పష్టం చేశారు. మహానాడును మించి నిర్వహించాలనే ఉద్దేశంతోనే కృష్ణా తీరంలో కాపునాడు పెట్టారని అంబటి రాంబాబు చెప్పుకొచ్చారు. రేపల్లెలో కాపు కార్తీక సమారాధన సమావేశం జరిగింది. ఈ సమావేశం వివిధ పార్టీల కాపు నేతలు హాజరయ్యారు. వంగవీటి మోహన రంగా కుమార్తె ఆషా కిరణ్ కూడా సమావేశంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ? 'రంగా కుమార్తె రాజకీయాల్లోకి వస్తారో రారో తెలియదు. వారు ఎక్కడున్నా కాపుల ఆశీస్సులు ఉంటాయి. నేను 1989లో గెలవటానికి రంగా హత్య కూడా ఒక కారణం. కాపులు సీఎం అయినా, కాకపోయినా.. ముఖ్యమంత్రిగా ఎవరు ఉండాలన్నది అప్పుడప్పుడు నిర్ణయిస్తారు. 1989లో కాంగ్రెస్ గెలవటానికి, గత ఎన్నికల్లో చంద్రబాబు సీఎం కావటానికి కాపులే కారణం. వచ్చే ఎన్నికల్లో రేపల్లెలో కాపు అభ్యర్థి పోటీలో ఉండాలని కోరుకుంటున్నాను. నేను మాత్రం రేపల్లెకు వచ్చే అవకాశం లేదు. మహానాడును మించి నిర్వహించాలనే ఉద్దేశంతోనే కృష్ణా తీరంలో కాపునాడు పెట్టారు. ఆ కాపునాడు సమావేశాన్ని దేశమే గుర్తించింది. నేను ఎస్ జగన్ కాపు కాస్తున్నట్లు కొంతమంది పొగుడుతుంటే.. మరికొంత మంది తిడుతుంటారు. రంగా హత్యతోనే అప్పటి ప్రభుత్వాన్ని కాపులు దించేశారు' అని అన్నారు.

## కర్నాటకలో మళ్లీ సిఎం రాజకీయం

### డికెకు పగ్గాలు అప్పగించాలంటున్న ఆయన వర్గం

**బెంగళూరు,**

కర్ణాటకలో మళ్లీ పవర్ పాలిటిక్స్‌కు తెరలేచాయి. తాజాగా కర్ణాటక అధికార పార్టీ పంచాయితీ ఢిల్లీ హైకమాండ్‌కు చేరింది. కర్ణాటకలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తి చేసుకుంది. ఇప్పుడు డీకే శివకుమార్ వర్గం.. సీఎం సిద్ధరామయ్యను మార్చాలంటూ డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేలు ఢిల్లీ వెళ్తున్నారు. రాష్ట్రంలో డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు ఇవ్వాలని ఆయన వర్గం ఎమ్మెల్యే కొరనున్నట్లు సమాచారం. అయితే రాష్ట్రంలో సీఎం మార్పు ఊహాగానాలే అంటూ సీఎం సిద్ధరామయ్య కొట్టిపారేశారు. కర్ణాటకలో పవర్ షేరింగ్‌పై ఇప్పుడు పవర్ పాలిటిక్స్ నడుస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం కాంగ్రెస్ హైకమాండ్ రాష్ట్రంలో ఎవరిని సీఎం చేయాలనే దానిపై పెద్ద ఎత్తున చర్చలు జరిపింది. ఆ సమయంలో పీసీసీ చీఫ్‌గా ఉన్న డీకే శివకుమార్, గతంలో సీఎంగా పని చేసిన సిద్ధరామయ్య పేర్లు తెరపైకి వచ్చాయి. వాళ్లిద్దరిలో కూడా సీనియర్‌గా ఉన్న సిద్ధరామయ్య వైపు పార్టీ అధిష్టానం మొగ్గు చూపి సీఎంగా పగ్గాలు అప్పగించింది. అయితే ఆ సమయంలో పలు కీలక శాఖలతో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వర్గం ప్రమాణస్వీకారం చేసింది. ఆ సమయంలో ఈ ఇద్దరు నాయకుల మధ్య రాజీ జరిగిందనే చర్చ బయటికి వచ్చింది. వీరిద్దరి మధ్య 2.5 ఫార్ములా సయోధ్య జరిగిందనే చర్చ కూడా జోరుగా ప్రచారం జరిగింది. మొదటి 2.5 ఏళ్లు రాష్ట్రంలో సిద్ధరామయ్య సీఎంగా ఉంటారని, తర్వాత కాలం డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా పని చేస్తారని ఒక రాజీ జరిగిందనే ప్రచారం బయటికి వచ్చింది. అందులో భాగంగా మొదటగా సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని డీకే వర్గం చెబుతుంది. కానీ ఇప్పుడు అనుకున్న సమయం ముగిసిన కూడా సీఎం కుర్చీ శివకుమార్‌కు ఎందుకు ఇవ్వడం లేదనే దానిపై ఆయన వర్గం వాళ్లు ప్రశ్నలు సంధిస్తున్నారు. గత వారమే సిద్ధరామయ్య, శివకుమార్ ఇద్దరు కూడా ఢిల్లీకి వెళ్లారు. ఆ సమయంలో వాళ్లిద్దరూ హైకమాండ్ పెద్దలతో విడివిడిగా సమావేశం అయ్యారు. పార్టీ పెద్దలకు రాష్ట్రంలోని పరిస్థితులు, ముఖ్యమంత్రి మార్పు అంశంపై వాళ్లిద్దరూ చర్చించినట్లు సమాచారం. అయితే ఆ సమయంలోనే హైకమాండ్ సీఎం మార్పుపై ఏ విషయం అయినా తామే నిర్ణయం తీసుకుంటామని, ఎవరు కూడా ఎటువంటి ఊహాగాలకు పోవద్దని, దీనిపై ఎక్కడ కూడా మాట్లాడవద్దని స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ ఢిల్లీ పర్యటన తర్వాత ఇద్దరు నాయకులు కూడా సైలెంట్‌గా ఉన్నప్పటికి ఇప్పుడు డీకే శివకుమార్ వర్గానికి చెందిన కొందరు ఎమ్మెల్యేలు హస్తినకు బాట పడుతున్నారు. ఈ రాత్రి వాళ్లు బెంగళూరు నుంచి ఢిల్లీకి వెళ్లి పార్టీ పెద్దలను కలిసి డీకే శివకుమార్‌ను సీఎంను చేయాలనే ఒక డిమాండ్‌ను చేసే ఛాన్స్ ఉందని సమాచారం. డీకే వర్గం ఎమ్మెల్యేలు పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేను కలుస్తారా, లేదంటే రాహుల్ గాంధీని కలుస్తారా అనేది మాత్రం ఇంకా అధికారికంగా బయటికి రాలేదు.

## కేంద్రమంత్రితో ఎంపి భేటీ

**కర్నూలు,**

కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఫుడ్ అండ్ ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఢిల్లీలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ నాగరాజు పాల్గొన్నారు. అనంతరం మంత్రి కార్యాలయం ల ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు జిల్లాలోని ఆహార శాఖ కు సంబంధించిన పలు అంశాల పై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తో చర్చించారు.

## లొంగిపోతే ప్రభుత్వ పక్షాన సాయం

### నక్సల్స్ జనజీవన స్రవంతిలోకి రావాలి: డిజిపి

**రంపచోడవరం,**

లొంగిపోయిన నక్సల్స్‌కు అన్ని విధాలా ప్రభుత్వ సహకారం ఉంటుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. చాలామంది ఇప్పటికే లొంగిపోయారని, మిగతావారు సైతం లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టులు లేని రాష్ట్రంగా చేయడమే పోలీసుల లక్ష్యమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. అల్లూరి జిల్లా రంపచోడవరం మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన స్థలాన్ని ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీజీపీ మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా మావోయిస్టుల ఏరివేత కొనసాగుతుందని, ఆరు నెలలుగా రాష్ట్రంలో మావోయిస్టుల కోసం సంభవ్ ఆపరేషన్ పేరిట గాలింపు చర్యలు ముమ్మరం చేశామని, అందులో భాగంగా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, టెక్ శంకర్‌తో పాటు దళాలకు చెందిన 13 మంది హతమయ్యారని, 50 మందిని అరెస్టు చేశామని వివరించారు. ఇప్పటికైన మావోయిస్టుల్లో మిగిలిన వారు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలువాలని సూచించారు. ఆపరేషన్ సంభవ్ కొనసాగుతూనే ఉంటుందని వెల్లడించారు. మావోయిస్టు రహిత రాష్ట్రంగా చేయాలనే లక్ష్యంతో, శాంతి భద్రతలు కాపాడేందుకు ఏపీ పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

## నకిలీ సంస్థలకు విరాళాలు ఇవ్వొద్దు: టిటిడి ఛైర్మన్

**తిరుమల,**

భక్తులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్న సంస్థలకు ఎట్టి పరిస్థితుల్లోనూ విరాళం ఇవ్వవద్దని టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు విజ్ఞప్తి చేశారు. గ్లోబల్ హిందు హెరిటేజ్ ఫౌండేషన్,షేవ్ టెంపుల్స్ డాట్ ఆర్గనైజేషన్ పేర్లతో వ్యవహరిస్తున్న కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ మోసపూరిత చర్యలతో విరాళాలు సేకరించేందుకు భక్తులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. నవంబర్ 29న తిరుమల, తిరుపతి, తిరుచానూరు ప్రాంతాలను పుణ్యక్షేత్రాలుగా ప్రకటించేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అనుమానాస్పద సంస్థలకు విరాళాలు ఇవ్వకుండా, వారి వలలో పడకుండా భక్తులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## తుపాను హెచ్చరికల నేపథ్యం

### ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### తాడేపల్లి మండలంలో ధాన్యం సేకరణపై ఆరా

### క్షేత్రస్థాయిలో పర్యటించిన రైతులతో చర్చించిన నాదెండ్ల

**గుంటూరు,**

తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. కొనుగోళ్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో 3వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని వివరించారు. ధాన్యం అమ్మిన కేవలం 4 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చిర్రావూరు, పాతూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. 17శాతం లోపే తేమ ఉండాలనేది కేంద్రం పెట్టిన నిబంధన అని... దాన్ని మాత్రమే అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతుల వద్ద నుండి ప్రతి ధాన్యం బస్తా కొనుగోలు చేస్తామని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.రైతులను వివరాల అడిగి తెలుసుకున్నారు. ముందుగా ప్రాతూరు గ్రామంలోని వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిర్రావూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతుల పడ్డ ఇబ్బందులను తెలుసుకొని, రాష్ట్రవ్యాప్తంగా నాలుగువేల రైతు సహాయ కేంద్రాలు ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాక, రైతుల ఖాతాల్లో మూడు గంటల్లోనే నగదు జమ చేస్తున్నామన్నారు. 4 వేల కోట్లు దాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉందన్నారు. 17 శాతం నుండి 24 శాతం వరకు రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి వినతి చేస్తామన్నారు. రైతుకు మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వ సూచనల మేరకు ముందుకు వెళ్తామని, కూటమి ప్రభుత్వం రైతుల పక్షం ఉంటుందని ఆయన తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, బస్తా 1792 రూపాయలకు కొనుగోలు చేయనున్నామన్నారు. 20369, 20389 రకం దాన్యం రైతుల నుండి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, సివిల్ సప్లై ఎండి తులసి, తాడేపల్లి తహసిల్దార్ డి సీతారామయ్య, జనసేన రాష్ట్ర నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి కేసులో వైవి విచారణ

**హైదరాబాద్,**

టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో వైఎస్సార్ సిపి పార్టీ నేత వైవి సుబ్బారెడ్డిని సిట్ బృందం గురువారం విచారించింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10లోని ఆయన నివాసానికి సిట్ అధికారుల బృందం చేరుకుని టీటీడీ కల్తీ నెయ్యి కేసులో ఆయన ఇంట్లోనే విచారిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్నతో పాటు టీటీడీ మాజీ ఈవోతో పాటు పలువురు అధికారులను సిట్ విచారించింది. వారు చెప్పిన సమాచారం మేరకు సిట్ వైవీ సుబ్బారెడ్డిని విచారిస్తోంది. సిట్ అధికారులు పలువురి స్టేట్మెంట్స్ తో పాటు పలు డాక్యుమెంట్స్ తీసుకొచ్చారు. వాటిని ముందుంచి వైవీ సుబ్బారెడ్డిని విచారించారు.

## కండువా ఊపుతూ హుషారెత్తించిన మోడీ

**పాట్నా,**

ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అయ్యారు. . బిహార్‌లో ఎన్డీయే విజయాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్న ప్రధాని మోదీ, 'గంచా మూమెంట్' తీసుకొచ్చారు. మెడలోని కండువా తీసి తలపై గుండ్రంగా తిప్పుతూ జనాన్ని ఉర్రూతలూగించారు. బిహార్ ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ప్రధాని ఉదయం నుంచీ చాలా ఉత్సాహంగా కనిపించారు. వేదిక వద్దకు చేరుకునే సందర్భంలో కూడా ప్రధాని తన కండువా గాల్లో ఊపుతూ అక్కడికి చేరుకున్న ప్రజల్ని ఉత్సాహపరిచే యత్నం చేశారు. కాగా, బిహార్‌కు పదవసారి ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షా తదితర ఎన్డీయే పెద్దలు హాజరయ్యారు. పాట్నాలోని గాంధీ మైదాన్‌లో జరిగిన ఈ వేడుకకు భారీ ఎత్తున జనం హాజరయ్యారు. ఈ సందర్భంగా పీఎం మోదీ తన కండువాతో జనాల్ని ఉత్సాహపర్చారు. ముఖ్యమంత్రి, మంత్రుల చేత గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ ప్రమాణ స్వీకారాలు చేయించారు. ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ (జేడీ-యూ), బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా, మరో 26 మంది మంత్రులుగా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు.

## ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల ఘటన

**న్యూఢిల్లీ**

ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లతో సంబంధం ఉన్న మరో నలుగురు నిందితులను ఎన్ఐఎ పట్టుకుంది. గురువారం శ్రీనగర్‌లో వీరిని అరెస్ట్ చేసింది. దీంతో ఈ దాడితో సంబంధం ఉన్న మొత్తం అరెస్టులు 6కి పెరిగాయి. నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట దగ్గర జరిగిన పేలుడు ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ ముమ్మరంగా దర్యాప్తు సాగిస్తోన్న సంగతి తెలిసిందే. జిల్లా సెషన్స్ జడ్జి, పాటియాలా హౌస్ కోర్టు జారీ చేసిన ఆర్డర్ల మేరకు నలుగురు నిందితులను జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. వారిని జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామాకు చెందిన డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనై, జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌కు చెందిన డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోకు చెందిన డాక్టర్ షాహీన్ సయీద్ ఇంకా, జమ్మూ కాశ్మీర్‌లోని షోపియన్‌కు చెందిన ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగేగా గుర్తించారు. వీరందరూ ఢిల్లీ బ్లాస్ట్ లో ముఖ్యమైన పాత్ర పోషించారని దర్యాప్తు ఏజెన్సీ చెబుతోంది. టీవల ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను ఎన్ఐఏ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. పేలుడుకు ఉపయోగించిన కారు ఎవరి పేరున రిజిస్టర్ అయిందో అతనైన(అమీర్ రషీద్ అలీ)ని, దాడిలో పాల్గొన్న ఉగ్రవాదికి సాంకేతిక సహాయం అందించిన డానిష్ అలియాస్ జాసిర్ బిలాల్ వాని లను ఔఎం అదుపులోకి తీసుకుంది. ఈ కేసులో పూర్తి కుట్రను వెలికితీసే ప్రయత్నాలలో భాగంగా వీరిద్దరినీ ఇంటరాగేట్ చేస్తోంది.కాగా, ఈ పేలుడు ఘటన జరిగిన వెంటనే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దీనిపై దర్యాప్తును ఎన్ఐఎ కి అప్పగించింది. దాడికి కారణమైన గ్రూపులోని ప్రతి సభ్యుడిని గుర్తించి అరెస్టు చేయడానికి ఏజెన్సీ వివిధ రాష్ట్ర పోలీసు దళాలతో కలిసి పనిచేస్తోంది. నవంబర్ 10న ఢిల్లీలోని నేతాజీ సుభాష్ మార్గ్‌లో ముష్కరమూకలు జరిపిన పేలుడులో 15 మంది మరణించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**నకిరేకల్ నియోజకవర్గం: అక్షర కలం,**

ప్రభుత్వం నిషేధించిన పేకాటను ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని రామన్నపేట ఎస్సై డి నాగరాజు శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రామన్నపేట గ్రామం లో ఎటువంటి అనుమతులు లేకుండా పేకాటను ఆడుతున్నారని సమాచారం రావటం తో రామన్నపేట పోలీసులు గ్రామ శివారు ప్రాంతంలోని ఐజిఎం చర్చి ఎదురుగా పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకున్నారు. వీరు రామన్నపేట కు చెందిన శివరాత్రి కుమార్(33) తండ్రి అంజయ్య, షేక్ యూసుఫ్(47), చినపాక శ్రవణ్ (35) వెరమల్ల నర్సింహ (57), బుద్ధ లింగస్వామి(39) ఉన్నారని. వారి వద్ద నుండి 3 మొబైల్ ఫోన్ లను,1820 రూపాయలను స్వాదినం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రామన్నపేట ఎస్సై డి నాగరాజు తెలిపారు. వీరిని చాకచక్యంగా పట్టుకున్న పోలీస్ లలో పోలీసు కానిస్టేబుల్ ప్రవీణ్, ప్రశాంత్, అన్వర్, రవి, మహేష్‌లను ఎస్ ఐ డి నాగరాజు అభినందించారు.

## మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులే

**మూసీ ప్రక్షాళన వెంటనే చేపట్టాలి-సిపిఐ**



**వలిగొండ నవంబర్ 21 అక్షరకలం:**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల నిండిన సందర్భంగా ఈనెల 15న రాష్ట్రవ్యాప్తంగా ప్రచార జాత ఆదిలాబాద్ బాసర నుండి ప్రారంభమై శుక్రవారం వలిగొండ మండల కేంద్రానికి ప్రచార జాత రావడంతో కామ్రేడ్ పశ్య పద్మ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు,కామ్రేడ్ వలి ఉల్లా ఖాద్రి,ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డిజి నరేంద్ర ప్రసాద్,ల నాయకత్వానికి సిపిఐ మండల సమితి, ప్రజా సంఘాలు పూలమాలలు వేసి స్వాగతం పలికారు.అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన సభలో పశ పద్మ మాట్లాడుతూ ప్రజల హక్కులు సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐకి ఉన్నదని,పోరాటాల ద్వారా అనేక హక్కులను చట్టాలను సాధించుకున్నామన్నారు.ఎన్నికల కమిషన్ నుంచి అన్ని సంస్థలను బిజెపి ప్రభుత్వం తమకు అనుకూలంగా లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు.దేశంలోని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజలను విచ్ఛిన్నకరం చేస్తున్నారన్నారు.అనేకమైన మేధావులనిపై దాడి చేస్తున్నారని,ప్రశ్నించే గొంతులను,ఉద్యమకారులను, అక్రమ కేసులతో, నిర్బంధిస్తున్నారన్నారు.మావోయిస్టు పార్టీ నాయకులను పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ అంటూ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని,బూటకపు ఎన్కౌంటర్లు బిజెపి చేస్తున్న మానవ హననానికి వ్యతిరేకంగా ప్రజాస్వామిక వాదులు రోడ్లపైకి రావాలన్నారు.మూసి ప్రక్షాళన చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు.డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,గోద శ్రీరాములు,బోలగోని సత్యనారాయణ,బోడ సుదర్శన్,వేషాల అశోక్,ఎండి ఇమ్రాన్,సలిగంజి వీరస్వామి, సిపిఐఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి,శీలం స్వామి,సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్,రామన్నపేట మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ,పోచంపల్లి మండల కార్యదర్శి గోడల నాగభూషణ్, నాయకులు అంజయ్య,రవీందర్,పోలేపాక యాదయ్య, యాదయ్య ,యాదగిరి ,సుద్దాల సాయికుమార్,నరసిమాచారి, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## పాకిస్తాన్ సంచలన విజయం

రైజింగ్ స్టార్ ఆసియా కప్ 2025లో భాగంగా పాకిస్తాన్ షాహీన్స్, యూఏఈ జట్ల మధ్య జరిగిన 9వ మ్యాచ్‌లో పాకిస్తాన్ సంచలన విజయం నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ బౌలర్లు చూపించిన ఆధిపత్యం మామూలుగా లేదు. యూఏఈ జట్టును తక్కువ స్కోరుకే కట్టడి చేయడంతో పాటు, పాకిస్తాన్ బ్యాటర్లు కేవలం 32 బంతుల్లోనే లక్ష్యాన్ని ఛేదించి అందరినీ ఆశ్చర్యపరిచారు.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూఏఈ జట్టు బ్యాటింగ్ ఎంచుకోవడం పూర్తిగా తప్పుగా నిరూపించబడింది. పాకిస్తాన్ బౌలర్లు తొలి ఓవర్ నుంచే వికెట్లు తీయడం మొదలుపెట్టారు. యూఏఈ బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలవలేకపోయారు. దీంతో యూఏఈ జట్టు కేవలం 18 ఓవర్లలోనే 59 పరుగులు చేసి ఆలౌట్ అయింది.యూఏఈ తరపున సయ్యద్ హైదర్ 19 బంతుల్లో 20 పరుగులు చేయగా, మహమ్మద్ ఫరాజుద్దీన్ 12 పరుగులు మాత్రమే చేయగలిగాడు. మిగిలిన బ్యాటర్లు ఎవరూ రెండంకెల స్కోరు కూడా దాటలేకపోయారు. పాకిస్తాన్ బౌలర్లలో సూఫియాన్ ముకీమ్ అద్భుతంగా రాణించాడు. సూఫియాన్ ముకీమ్ 4 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 12 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. అహ్మద్ డానియాల్ 3 ఓవర్లలో 7 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీశాడు. మాజ్ సదాకత్ కూడా 2 వికెట్లు తీశాడు. వీరే కాకుండా, షాహిద్ అజీజ్, అరఫాత్ మిన్హాస్, ముహమ్మద్ షాజాద్ తలో ఒక వికెట్ తీసుకున్నారు.పాకిస్తాన్ జట్టుకు 60 పరుగుల సులువు లక్ష్యం లభించింది. ఈ లక్ష్యాన్ని పాకిస్తాన్ కేవలం 5.2 ఓవర్లలోనే, ఒక వికెట్ కోల్పోయి ఛేదించి వేసింది. అంటే, లక్ష్యాన్ని చేరుకోవడానికి వారికి కేవలం 32 బంతులు మాత్రమే అవసరమయ్యాయి. పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్ మాజ్ సదాకత్ 15 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 37 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి నాటౌట్‌గా నిలిచాడు. మరో బ్యాటర్ గాజీ ఘోరీ 12 బంతుల్లో 16 పరుగులు చేసి అజేయంగా వెనుదిరిగాడు. ఈ అద్భుతమైన విజయంతో పాకిస్తాన్ షాహీన్స్ గ్రూప్ బిలో తమ ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఈ టోర్నమెంట్‌లో పాకిస్తాన్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. అంతకుముందు భారత్ మరియు ఒమన్ జట్లను కూడా పాకిస్తాన్ ఓడించింది.

## రెండో టెస్ట్ కోసం ప్యాడ్‌ను తీసేసి ప్రాక్టీస్!

సౌతాఫ్రికాతో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా 30 పరుగుల తేడాతో ఓడిపోయిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత బ్యాట్స్‌మెన్‌లు సౌతాఫ్రికా స్పిన్నర్ల బౌలింగ్‌లో పరుగులు తీయడానికి చాలా కష్టపడ్డారు. ఈ సమస్యను అధిగమించేందుకు భారత జట్టు ఇప్పుడు వినూత్నంగా, చాలా సాహసోపేతమైన ప్రాక్టీస్ విధానాన్ని మొదలుపెట్టింది. ఈ స్పెషల్ ట్రైనింగులో ఆటగాళ్లకు గాయాలయ్యే ప్రమాదం ఉన్నా, దాన్ని లెక్కచేయకుండా బ్యాటర్లు ముమ్మరంగా సాధన చేస్తున్నారు. గువహతిలో నవంబర్ 22 నుంచి జరగబోయే రెండో టెస్టుకు ముందు టీమ్ ఇండియా అనుసరిస్తున్న ఈ గంభీరమైన ప్లాన్ వివరాలు చూద్దాం. కోల్‌కతాలో జరిగిన మొదటి టెస్టులో వైఫల్యం తర్వాత, భారత బ్యాటర్లు ప్రత్యేకంగా స్పిన్నర్లను ఎదుర్కోవడానికి ఒక వినూత్న వ్యూహాన్ని అనుసరించారు. బ్యాట్స్‌మెన్‌లు ఒక ప్యాడ్‌ను తీసేసి (ముందు కాలుకు ఉండే ప్యాడ్) సుమారు మూడు గంటల పాటు స్పిన్నర్ల బౌలింగ్‌ను ఎదుర్కొని ప్రాక్టీస్ చేశారు. ముందు కాలుకు ప్యాడ్ లేకుండా బ్యాటింగ్ చేయడం అంటే, బంతి కాలికి లేదా ఇతర భాగాలకు తగిలితే గాయమయ్యే ప్రమాదం ఉంటుంది. ఇది ఒక పాత పద్ధతి. దీని ద్వారా బ్యాట్స్‌మెన్‌లు బంతిని కేవలం తమ ముందు ప్యాడ్‌తో అడ్డుకోవడానికి ప్రయత్నించకుండా, బ్యాట్‌ను మాత్రమే ఉపయోగించి ఆడటానికి అలవాటు పడతారు. భారత లెఫ్ట్ హ్యాండర్లలో బ్యాక్ ఫుట్‌పైకి వెళ్లి ఆడే ధోరణి ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాక్టీస్ వారికి స్పిన్నర్ల బౌలింగ్‌ను ముందుకు వచ్చి ఆడటానికి, ప్యాడ్‌ను కాకుండా బ్యాట్‌ను ఎక్కువగా ఉపయోగించడానికి సహాయపడుతుంది.

## ఈ సీజన్?లోనూ కెప్టెన్?గా పాట్? కమిన్సే!

సన్? రైజర్స్ హైదరాబాద్? జట్టుకు కొత్త కెప్టెన్?ను నియమిస్తారని ప్రచారానికి యాజమాన్యం ఫుల్?స్టాప్? పెట్టింది. వచ్చే %ఞశ% సీజన్?లోనూ పాట్? కమిన్సే కెప్టెన్?గా ఉంటారంటూ సోషల్? మీడియాలో ఓ పోస్టర్?ను షేర్? చేసింది. గతంలో కూడా సన్?రైజర్స్? హైదరాబాద్? తమ కెప్టెన్ పేరును ధ్రువీకరించింది. కానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. తాజాగా సోమవారం నవంబర్ 17న, ఫ్రాంచైజీ తన '%ఞ%' హ్యాండిల్‌లో ఆస్ట్రేలియన్ పాట్ కమిన్స్?ను మూడోసారి %ఞ%‌ కెప్టెన్‌గా కొనసాగుతారని స్పష్టం చేసింది.దీంతో వరుసగా మూడోసారి ఫ్రాంచైజీ పగ్గాలు చేపట్టనున్నారు. ఇదిలా ఉండగా కమిన్స్? ప్రస్తుతం వెన్ను గాయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. గాయం కారణంగా యాషెస్? టెస్ట్?కు దూరమయ్యాడు. దీంతో నవంబర్? 21 నుంచి ఇంగ్లాండ్?తో ప్రారంభమయ్యే సిరీస్? ఓపెనర్?లో స్టీవ్?స్మిత్? ఆస్ట్రేలియాకు కెప్టెన్?గా వ్యవహరించనున్నాడు. అయితే డిసెంబర్? 4 నుంచి బ్రిస్బేన్?లో ప్రారంభమయ్యే రెండో టెస్ట్?కు పాట్? కమిన్స్? ఫిట్?గా ఉంటాడని అంతా భావిస్తున్నారు.సన్?రైజర్స్ హైదరాబాద్ 2026 ఐపీఎల్ కోసం తమ జట్టును నియమించుకొని, అందులో ఎనిమిది మందిని పేర్లు ప్రకటించింది. వారు మహమ్మద్ షమీని లఖ్?నవూకు రూ.10 కోట్లకు (100 మిలియన్ రూపాయలు) కొనుగోలు చేశారు. వారు ఆడమ్ జంపా, రాహుల్ చాహర్, వియాన్ ముల్డర్‌తో సహ అనేక మంది ఆటగాళ్లు ఉన్నారు. మినీ-వేలంలో ఆటగాళ్లను కొనుగోలు చేయడానికి సన్‌రైజర్స్ వద్ద ఇప్పుడు ?25.50 కోట్లు మిగిలి ఉన్నాయి. దీని వల్ల జట్టు స్లాట్‌లను పూరించడానికి మరో 10 మంది ఆటగాళ్లను పొందేందుకు వీలు కలుగుతుంది. ఎందుకంటే నియమాలు ప్రతి జట్టు గరిష్టంగా 25 మంది ఆటగాళ్లను కొనుగోలు చేయడానికి అనుమతిస్తాయి. ఇటీవలి సీజన్లలో బాగా రాణించిన కోర్ జట్టును నిలుపుకుంది. కమిన్స్? కెప్టెన్సీలో, హైదరాబాద్ 2024 లో రన్నరప్‌గా నిలిచింది. కానీ 2025 సీజన్‌లో తమ ప్రదర్శనను కొనసాగించడంలో విఫలమై ప్లేఆఫ్‌కు అర్హత సాధించలేకపోయింది. ఆ జట్టు 14 మ్యాచ్‌ల్లో ఆరు విజయాలు, ఏడు ఓటములు, ఒక డ్రాతో ఆరో స్థానంలో నిలిచింది.ఇదిలా ఉండగా ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న పాట్ కమిన్స్ 2014లో సన్‌రైజర్స్ కెప్టెన్సీని చేపట్టారు. అంతకుముందు కోల్?కతా నైట్? రైడర్స్?, ఢిల్లీ క్యాపిటల్స్?కు ప్రాతినిధ్యం వహించాడు. 2024 కి ముందు కమిన్స్ సన్‌రైజర్స్ కెప్టెన్‌గా నియమితులయ్యారు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్, 2023 %ఞణ×% ప్రపంచ కప్ విజయం తర్వాత, 2024 వేలంలో ఆస్ట్రేలియన్ ఆటగాడు ఐడెన్ మార్క్రామ్ తర్వాత ఆయన స్థానంలో కమిన్స్? బాధ్యతలు స్వీకరించాడు. అతని సారథ్యంలో 2024లో ఫైనల్? చేరిన సన్‌రైజర్స్, 2025లో ఆరోస్థానంలో నిలిచింది. మొత్తంగా కమిన్స్? కెప్టెన్సీలో 30 మ్యాచ్?లు ఆడగా అందులో 15 గెలిచి, 14 ఓడింది. ఓ మ్యాచ్?లోనైతే ఫలితం తేలనేలేదు.

## బవుమా అరుదైన రికార్డు..

సొంతగడ్డ స్పిన్ పిచ్ మనకు అడ్డా! అలాంటి చోట, 124 పరుగుల టార్గెట్‌ను ఛేదించలేక టీమ్?ఇండియా కుప్పకూలడం ఫ్యాన్స్‌కు పెద్ద షాక్. 15 ఏళ్ల తర్వాత మన గడ్డపై సౌతాఫ్రికా టెస్ట్ గెలిచి చరిత్ర సృష్టించింది. అయితే, ఈ ఓటమి కంటే ఎక్కువగా ఇప్పుడు సౌతాఫ్రికా కెప్టెన్ గురించే పెద్ద చర్చ నడుస్తోంది. అతను కెప్టెన్ అయినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఓడిపోలేదు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో కూడా గెలిచాడు.సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా ఒక అరుదైన రికార్డును కొనసాగిస్తున్నాడు. అతను టెస్ట్ కెప్టెన్ అయినప్పటి నుంచి ఇప్పటి వరకు సౌతాఫ్రికా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. బవుమా మొత్తం 11 టెస్టులకు నాయకత్వం వహించగా, అందులో 10 మ్యాచ్‌లలో సౌతాఫ్రికా గెలిచింది, మరో మ్యాచ్ డ్రాగా ముగిసింది. అతని కెప్టెన్సీలోనే ఆస్ట్రేలియాపై డబ్ల్యూటీసీ ఫైనల్ కూడా గెలిచారు. ఇప్పుడు టీమ్?ఇండియా లాంటి బలమైన జట్టును సొంత గడ్డపై ఓడించి, తన అజేయమైన రికార్డును కొనసాగించడం విశేషం.ఈ మ్యాచ్ ఓటమికి పూర్తిగా భారత బ్యాటర్లదే బాధ్యత. 124 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన టీమ్?ఇండియా, కేవలం 93 పరుగులకే కుప్పకూలింది. 30 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. మన టాప్ ఆర్డర్ పూర్తిగా ఫెయిల్ అయింది. యశస్వి జైస్వాల్ (0), కేఎల్ రాహుల్ (1), కెప్టెన్ రిషభ్ పంత్ (2), ధ్రువ్ జురెల్ (13) దారుణంగా విఫలమయ్యారు. చివర్లో వాషింగ్టన్ సుందర్ (31), రవీంద్ర జడేజా (18), అక్షర్ పటేల్ (26) కాసేపు పోరాడినా, అది విజయానికి సరిపోలేదు. స్పిన్ పిచ్‌పై సౌతాఫ్రికా స్పిన్నర్లు చెలరేగిపోయారు.ఈ పిచ్‌ను ఇండియా స్పిన్నర్లు (జడేజా, అక్షర్, కుల్దీప్) కోసం తయారుచేశారు. కానీ, మన స్పిన్నర్ల కంటే సౌతాఫ్రికా స్పిన్నర్ సైమన్ హర్మర్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 8 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. మరోవైపు కేశవ్ మహారాజ్ కూడా కీలక వికెట్లు తీశాడు. మన బ్యాటర్లు సొంత పిచ్‌పైనే స్పిన్‌ను ఆడలేక చేతులెత్తేయడం విమర్శలకు తావిస్తోంది. 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత సౌతాఫ్రికా మన గడ్డపై టెస్ట్ మ్యాచ్ గెలవడం ఇదే తొలిసారి.ఓటమి తర్వాత కెప్టెన్ రిషభ్ పంత్ మాట్లాడుతూ, "మేము ఈ లక్ష్యాన్ని ఛేదించాల్సింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో ఒత్తిడి పెరిగిపోయింది" అని ఒప్పుకున్నాడు. అయితే, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం పిచ్‌ను వెనకేసుకొచ్చాడు. "ఇది ఆడలేని వికెట్ ఏమీ కాదు. మాకు కచ్చితంగా ఇలాంటి వికెట్లే కావాలి. క్యూరేటర్ మాకు పూర్తి సపోర్ట్ ఇచ్చాడు" అని అన్నాడు. అంటే, మనకు కావాలని స్పిన్ పిచ్ తయారు చేయించుకుని, మనమే అందులో ఫెయిల్ అయ్యామని గంభీర్ పరోక్షంగా ఒప్పుకున్నాడు. ఇది గత 6 హోమ్ టెస్టుల్లో ఇండియాకు 4వ ఓటమి కావడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా గెలిచిందంటే, దానికి కెప్టెన్ బవుమా బ్యాటింగ్ కూడా ఒక కారణం. రెండో రోజు ఆట ముగిసేసరికి సౌతాఫ్రికా 93/7తో, కేవలం 63 పరుగుల ఆధిక్యంలో ఉంది. మూడో రోజు ఇండియా త్వరగా వికెట్లు తీస్తుందనుకుంటే, కెప్టెన్ బవుమా (55 నాటౌట్) అడ్డుగోడలా నిలబడ్డాడు. కార్బిన్ బాష్ (25)తో కలిసి 44 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఆ ఆధిక్యమే చివరికి మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ఆసీస్‌ను డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఓడించి, ఇప్పుడు ఇండియాను సొంతగడ్డపై ఓడించి, బవుమా తన కెప్టెన్సీకి తిరుగులేదని నిరూపించుకున్నాడు.

## గంభీర్ వల్లే టీమిండియాకు ఓటమి

### టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్

సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో టీమిండియాకు ఎదురైన ఓటమి నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గంభీర్ అనాలోచిత నిర్ణయాల కారణంగానే టీమిండియా విజయాలు అందుకోలేకపోతుందని అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లు మండిపడుతున్నారు. సోషల్ మీడియా వేదికగా గంభీర్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా ఈ జాబితాలోకి టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ చేరాడు.నేరుగా గంభీర్‌పై విమర్శలు చేయకపోయినా.. టీమిండియా మేనేజ్‌మెంట్ కారణంగానే ఘోర పరాజయాలను ఎదుర్కొంటుందని అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా జట్టు వాతావరణం దెబ్బతిన్నదని, టీమ్‌లో ఒక్క ప్లేయర్ కూడా స్వేచ్ఛగా ఆడలేకపోతున్నారని ఆరోపించాడు. జట్టులో పదే పదే మార్పులు చేయడంతో ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతుందని తెలిపాడు. ఏ ఒక్క ప్లేయర్‌కు కూడా టీమ్ మేనేజ్‌మెంట్ నుంచి మద్దతు లభించడం లేదన్నాడు.'జట్టులో ఎవరు ఆడినా.. వారికి టీమ్ మేనేజ్‌మెంట్ మద్దతు ఉందనే భావనలో లేరు. ఒక్కరు కూడా ఆటగాళ్లను వెనకేసుకొని రావడం లేదు. జట్టులో ప్రతీ ఒక్కరు భయంతో ఉన్నారు. జట్టులో చోటు ఉంటుందో లేదోననే భయంతోనే ఆడుతున్నారు. ఒక్కరు కూడా స్వేచ్ఛగా ఆడటం లేదు. సర్ఫరాజ్ ఖాన్ సెంచరీ చేసిన తర్వాత కూడా జట్టులో అతని చోటు ఖరారు కాలేదు. సెంచరీ తర్వాత అతను తిరిగి జట్టులోకి కూడా రాలేకపోయాడు. సాయి సుదర్శన్ 87 పరుగులు చేశాడు. అతను కూడా తదుపరి మ్యాచ్ ఆడలేదు. జట్టు అంతా గందరగోళంలో ఉంది.'అని తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మహమ్మద్ కైఫ్ చెప్పుకొచ్చాడు.ఆటగాళ్లకు వరుసగా అవకాశాలు ఇచ్చి, వెన్ను తట్టి ప్రోత్సహించాలని కైఫ్ సూచించాడు. అప్పుడే ఆటగాళ్లు ఎలాంటి బెరుకు లేకుండా స్వేచ్ఛగా ఆడగలరని అభిప్రాయపడ్డాడు. ఇలా చేస్తేనే టీమిండియాకు ఆశించిన ఫలితాలు దక్కుతాయని చెప్పాడు. కోల్‌కతా వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. 124 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా ఛేదించలేకపోయింది. పూర్తిగా బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌ను సిద్ధం చేయడంతో భారత బ్యాటర్లు తడబడ్డారు. ఈ తరహా పిచ్‌ను తానే తయారు చేయించానని గంభీర్ అంగీకరించాడు. దాంతో అతనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## ఐపీఎల్ కెప్టెన్సీ వద్దంటున్నా

### స్టార్ క్రికెటర్ కేఎల్ రాహుల్

భారత వికెట్ కీపర్-బ్యాటర్ కేఎల్ రాహుల్ ఐపీఎల్ కెప్టెన్సీపై ఆటగాళ్లు ఎదుర్కొనే ఒత్తిడి గురించి ఇటీవల సంచలన విషయాలను వెల్లడించారు. అంతర్జాతీయ క్రికెట్‌తో పోలిస్తే ఐపీఎల్‌లో కెప్టెన్సీ ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. 33 ఏళ్ల కేఎల్ రాహుల్ గతంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు సారథ్యం వహించిన సమయంలో వివాదాస్పదంగా మారారు. ముఖ్యంగా 2024 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై భారీ ఓటమి తర్వాత ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గోయెంకాతో మైదానంలోనే వాదనకు దిగిన ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. 2024 సీజన్ తర్వాత రాహుల్ లక్నో నుంచి వైదొలగడం గమనార్హం.'హ్యూమన్స్ ఆఫ్ బాంబే' కోసం జతిన్ సప్రూతో మాట్లాడుతూ.. ఐపీఎల్ కెప్టెన్లు



నిరంతరం విపరీతమైన ఒత్తిడిలో ఉంటారని కేఎల్ రాహుల్ వెల్లడించారు. క్రీడా నేపథ్యం లేని యజమానుల స్థాయిలోనూ నిర్ణయాలను వివరించాల్సి రావడం చాలా కష్టమని ఆయన అన్నారు."ఐపీఎల్‌లో కెప్టెన్‌గా నాకు కష్టంగా అనిపించింది ఏంటంటే... మీటింగ్స్, రివ్యూలు చాలా ఎక్కువ అవసరం అవుతాయి, అంతేకాకుండా యజమానుల స్థాయిలో కూడా నిర్ణయాలకు వివరణ ఇవ్వాల్సి రావడం." గురించి కేఎల్ రాహుల్ మాట్లాడారు. "ఐపీఎల్ ముగిసే సమయానికి 10 నెలల అంతర్జాతీయ క్రికెట్ ఆడిన తర్వాత కంటే కూడా నేను మానసికంగా, శారీరకంగా ఎక్కువగా అలసిపోయాను అని గ్రహించాను," అని రాహుల్ పేర్కొన్నారు.ఐపీఎల్‌లో తరచుగా ఎదురయ్యే ప్రశ్నల గురించి కేఎల్ రాహుల్ వివరిస్తూ క్రీడా నేపథ్యం లేని వ్యక్తులకు వివరించడం కష్టమని తెలిపారు."కోచ్‌లు, కెప్టెన్లను నిరంతరం చాలా ప్రశ్నలు అడుగుతారు. ఒక దశ దాటాక అది విచారణలా అనిపిస్తుంది- 'ఎందుకు ఈ మార్పు చేశారు? అతన్ని ఎందుకు ఆడిస్తున్నారు? మన బౌలర్లు ఎందుకు స్పిన్ చేయించలేకపోతున్నారు? ప్రత్యర్థి 200 పరుగులు చేస్తే మనం 120 కూడా ఎందుకు చేయలేకపోయాం?' లాంటి ప్రశ్నలు వస్తాయి." అని అన్నారు.అంతర్జాతీయ క్రికెట్‌లో ఇలాంటి ఒత్తిడి ఉండదని కేఎల్ రాహుల్ వివరించారు. ఎందుకంటే అక్కడ కోచ్‌లు, సెలెక్టర్లకు ఆట సూక్ష్మ నైపుణ్యాలు తెలుసన్నారు. "సంవత్సరం పొడవునా మమ్మల్ని ఈ ప్రశ్నలు అడగరు, ఎందుకంటే కోచ్‌లకు ఏమి జరుగుతుందో తెలుసు. మీరు కేవలం కోచ్‌లకు,సెలెక్టర్లకు మాత్రమే జవాబు చెప్పాలి. వారంతా క్రికెట్ ఆడిన వారే, ఆటను అర్థం చేసుకుంటారు" అని రాహుల్ అన్నారు. కేఎల్ రాహుల్ చివరిగా ఒక ముఖ్యమైన విషయాన్ని చెప్పారు: "మీరు ఎన్ని పనులు చేసినా, ఎన్ని బాక్సులను టిక్ చేసినా, క్రీడల్లో ఏదీ విజయాన్ని హామీ ఇవ్వదు. క్రీడా నేపథ్యం లేని వ్యక్తులకు ఇది వివరించడం కష్టం." అని కేఎల్ రాహుల్ స్పష్టం చేశారు.కేఎల్ రాహుల్ లక్నో జట్టు మూడు సీజన్లు కెప్టెన్‌గా వ్యవహరించిన తర్వాత 2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ (%ణజ%) రూ. 14 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే అక్కడ అతను కెప్టెన్సీ తీసుకోలేదు. అద్భుతమైన సీజన్ తర్వాత 2026 ఐపీఎల్ వేలానికి ముందు ఢిల్లీ క్యాపిటల్స్ అతన్ని రిటైన్ చేసుకుంది.

## బాబర్ పై కొరడా ఝుళిపించిన ఐసీసీ

పాకిస్తాన్ మాజీ కెప్టెన్, స్టార్ బ్యాట్స్‌మెన్ బాబర్ అజామ్ పై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ చర్య తీసుకుంది. ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ లోని లెవల్ 1 నిబంధనను ఉల్లంఘించినందుకు గాను, బాబర్ అజామ్‌పై అతని మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా విధించారు. ఈ సంఘటన శ్రీలంకతో జరిగిన మూడో వన్డే మ్యాచ్‌లో జరిగింది. ఆటగాళ్ల క్రమశిక్షణ విషయంలో ఐసీసీ ఎంత కఠినంగా ఉంటుందో ఈ సంఘటన మరోసారి నిరూపించింది. రావల్పిండిలో నవంబర్ 16న జరిగిన పాకిస్తాన్ %జం% శ్రీలంక మూడో వన్డే మ్యాచ్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. పాకిస్తాన్ బ్యాటింగ్ చేస్తున్న 21వఓవర్‌లో, బాబర్ అజామ్ అవుట్ అయిన తర్వాత క్రీజ్ వదిలి వెళ్లే ముందు తన బ్యాట్‌తో స్టంప్స్‌ను కొట్టాడు (లేదా బంతిని స్టంప్స్‌పై కొట్టాడు). ఈ చర్యను ఐసీసీ ఆచార నియమావళిలోని ఆర్టికల్ 2.2 ఉల్లంఘనగా పరిగణించారు. ఈ ఆర్టికల్ అంతర్జాతీయ మ్యాచ్‌ల సమయంలో క్రికెట్ పరికరాలు, మైదాన పరికరాలు లేదా ఫిట్టింగ్‌లను దుర్వినియోగం చేయకుండా ఉండాలని చెబుతుంది. జరిమానాతో పాటు బాబర్ అజామ్ క్రమశిక్షణ రికార్డులో ఒక డీమెరిట్ పాయింట్ కూడా యాడ్ చేశారు. గత 24 నెలల కాలంలో బాబర్ అజామ్‌కు ఇది మొదటి తప్పిదం. మైదానంలో ఉన్న అంపైర్లు, థర్డ్ అంపైర్, ఫోర్త్ అంపైర్ ఈ ఆరోపణలను నమోదు చేశారు. ఆ తర్వాత ఐసీసీ ఇంటర్నేషనల్ ప్యానెల్ ఆఫ్ మ్యాచ్ రిఫరీ అయిన అలీ నఖ్వీ జరిమానాను ప్రతిపాదించారు. బాబర్ అజామ్ తన తప్పును అంగీకరించడంతో, ఎలాంటి అధికారిక విచారణ అవసరం లేకుండానే జరిమానాను ఆమోదించారు. ఈ మూడో వన్డే మ్యాచ్‌లో పాకిస్తాన్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. శ్రీలంక జట్టు 45.2 ఓవర్లలో కేవలం 211 పరుగులకే ఆలౌట్ అయింది. సదీరా సమరవిక్రమ 48 పరుగులు చేశాడు. పాకిస్తాన్ బౌలర్లలో మహమ్మద్ వసీం జూనియర్ 3 వికెట్లు తీశాడు. పాకిస్తాన్ 44.4 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించి గెలిచింది. పాకిస్తాన్ తరఫున ఫఖర్ జమాన్ 55 పరుగులు, మహమ్మద్ రిజ్వాన్ 61 పరుగులు, హుస్సేన్ తలత్ అజేయంగా 42 పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్ జెఫ్రీ వాండర్సే 3 వికెట్లు పడగొట్టాడు.



# అబద్దాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

## గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలకు మేం దూరం

## ఉపాధి, ఉద్యోగాల కోసం పెట్టుబడుల వేట

## గతంలో ఇచ్చిన జీవోల ఆధారంగానే భూ కేటయింపులు

## ఎవ్వరికీ భూములు దోచిపెట్టే పరిస్థితి లేదు

## కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెబుతున్నాని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం రేవంత్ నేతృత్వంలో పెట్టుబడుల కోసం, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని అన్నారు. అచిర కాలంలోనే తెలంగాణ అనేక విజయాలు సాధించిందని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అడ్డగోలుగా జీవోలు, చెల్లింపులు చేయడం లేదని, వారి హయాంలో ఏం చేసినా దాని వెనుక ఓ మతలబు ఉండేదని ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడారు. 'మా కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై కేటీఆర్ ఆరోపణలు చేశారు. మొత్తం 9,292 ఎకరాల భూమి గురించి మాట్లాడారు. పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోంది. 2023లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడు జీవోలు ఇచ్చింది. ఆ జీవో ప్రకారం హైదరాబాద్‌లోని భూములను ట్రాన్స్‌ఫర్‌కు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ భూమి అమ్ముకున్నట్టు కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఫ్రీహోల్డ్, ల్యాండ్ లీజ్‌కు తేడా లేకుండా మాట్లాడారు. 2023లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన జీవో ప్రకారమే భూములు ఇస్తున్నాం. భూమి హక్కులు ఉన్న వారికి మేలు చేయాలని చూస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో చాలా భూములు బదిలీ చేశారు. పరిశ్రమలకు ఉపయోగపడాలని గ్రిడ్ పాలసీ తీసుకున్నారని అనుకున్నాం. పారిశ్రామిక వేత్తలను ఇబ్బంది పెట్టకూడదు. పెట్టుబడులు రావాలని రాయితీలతో కూడిన పాలసీలు తీసుకుంటాం. కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే భూములు ఇస్తున్నారు. పెట్టుబడులు రావాలి, ఉపాధి పెంచాలి అనేది మా లక్ష్యం. ఫ్రీహోల్డ్ ల్యాండ్ ఉన్నవారు పాలసీ ద్వారా అవకాశం ఉంటే దరఖాస్తు చేసుకుంటారని అన్నారు. భారత రాష్ట్ర సమితి నేతలు అభూత కల్పనలతో రాష్ట్ర ప్రజలకు సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత ఆ పార్టీ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. పెట్టుబడులు రాకూడదు, రాష్ట్ర అభివృద్ధి జరగకూడదు అనేది కేటీఆర్ ఆలోచన. ఆధారాలు ఉంటేనే మాట్లాడాలి. కేటీఆర్ కొంత మంది పేర్లు చెప్పారు.. వారు ప్రభుత్వంలో లేరు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా అబద్దాల ప్రచారం మానుకోవాలన్నారు. గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలు జరగడం లేదన్నారు. స్వలాభం అన్నదానికి వారు హయాంలో తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు.

# అసత్య ఆరోపణలపై చర్చకు సిద్ధమా .. బుర్ర నర్సింహ యాదవ్...

**వలిగొండ నవంబర్ 21 అక్షరకలం:**

తనపై చేసిన భూకబ్జా ఆరోపణలు అవాస్తవమని,అసత్య ఆరోపణలపై,చర్చకు సిద్ధమా అని,బుర్ర నర్సింహ అన్నారు.శుక్రవారం అరూరు గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బుర్ర నరసింహ మాట్లాడాతు గ్రామానికి చెందిన బుర్ర సుశీల 2012వ సంవత్సరంలో సర్వే నంబర్ 725,730,746,747,లలో మొత్తం 3 ఎకరాల 16 గుంటల భూమిని నాకు అమ్మిందని,ఆ సమయంలో ముందస్తుగా లక్ష రూపాయలు,తరువాత 2 నెలల కాలంలో గ్రామస్తులు సమక్షంలో



5 లక్షల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు.2012 సంవత్సరం నుండి ఇప్పటి వరకు కబ్జాలో ఉన్నట్టు తెలిపారు.తనపై చేసిన ఆరోపణలు అవస్థమని,కుట్ర రాజకీయాలతో ఆరోపణలు చేస్తున్నారన్నారు.అనంతరం బొలుగుల రాజు మాట్లాడుతూ బోలుగుల భాగ్యమ్మ ఏకపక్షంగా బుర్ర నరసింహపై ఆరోపణ చేయడం సరైనది కాదని, భూమీ విషయంలో ఇద్దరి మధ్య విబేధాలు రావడంతో భాగ్యమ్మ,మేము ఇరువర్గాలు కలిసి బుర్ర నరసింహ దగ్గర పాసు పుస్తకాలు పెట్టిన మాట వాస్తవమే,కానీ ఇరు వర్గాల అంగీకారంతో పాసుబుక్కులు ఇవ్వడానికి నరసింహ సిద్ధంగా ఉన్నాడని,భూమి పంచాయతీ పెండింగ్లో ఉన్నందున, సమస్యకు పరిష్కారం దొరకలేదన్నారు.ఆరుర్ గ్రామంలో భూమి కబ్జా చేసిన ఆరోపణలో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.సర్వే నంబర్ 320లో ప్రభుత్వ భూమి ఎవ్వరి ఆధీనంలో ఉన్నదని చెప్పాలన్నారు.ఉన్న ప్రభుత్వ భూమిని అధికారుల సమక్షంలో కొలతలు వేసి తేలిన వారు వెంటనే గ్రామపంచాయతీకి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఓ నాయకుడు పేద రైతుల దగ్గర కౌలుకు తీసుకున్నానని,అంటున్న మాట ఎంతవరకు సమంజసమని,భూస్వామికి కౌలు ఎందుకని,అది కౌలు కాదని అది కబ్జా అని ఆయన అన్నారు.కబ్జాలో ఉన్న భూమిని అధికారులు తక్షణమే విచారణ చేసి పేద రైతులకు పంచి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొడితల కరుణాకర్,బండారు మైపాల్ రెడ్డి, కొప్పుల బాలరాజ్,బండారు చిన్న నరసింహారెడ్డి,పెంటయ్య,మర్రి ముత్యాలు,పోలేపాక నరసింహ, కసరబోయిన నరసింహ,బుర్ర శ్రీశైలం,క్యాథరి నరేష్,చిలుకమర్రి అంజయ్య పాల్గొన్నారు.

# ఎటిసి ద్వారా నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 21:**

ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా అవకాశాలు కల్పించడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో గల అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ (ఎటిసి) ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ వై రమేష్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వివిధ ట్రేడ్ లలో నిరుద్యోగ యువతకు వృత్తి విద్య శిక్షణ అందించి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని, కోర్సు శిక్షణ అనంతరం అప్రెంటిస్ సమయంలో దాదాపు నెలకు 12 వేల రూపాయల వరకు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు వృత్తి విద్య శిక్షణ అందించి వారి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసి భవిష్యత్తులో ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వైద్య విద్యార్థులు చదువుకునేందుకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు

## పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 21:**

ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్య అభ్యసిస్తున్న వైద్య విద్యార్థులు చదువుకునేందుకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పిస్తామని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల పరిచయ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సులేమాన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ





సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య కళాశాలలో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించి నిష్ణాతులైన అధ్యాపకుల ద్వారా విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల అవసరమేరకు ఎంపి లాడ్స్ నిధుల నుండి బస్సు సర్వీసు కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు క్రీడలకు సంబంధించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతతో ఇష్టపడి చదివి మంచిర్యాల జిల్లా పేరును రాష్ట్రంలోనే కాకుండా జాతీయస్థాయిలో వినిపించాలని తెలిపారు. తన తండ్రి, అక్క కూడా వైద్య విద్య అభ్యసించారని, విద్యార్థులు వైద్య రంగాన్ని ఎంపిక చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. వైద్య విద్య పూర్తి చేసుకుని సమాజంలో ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఇటీవల కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి జల సంరక్షణ పురస్కారాలలో మంచిర్యాల జిల్లాను జాతీయస్థాయిలో నిలబెట్టి జిల్లా కలెక్టర్ అవార్డు తీసుకోవడం అభినందనీయమని, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ఏకాగ్రతతో చదివి మంచిర్యాల జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, వైద్య విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను సమకూర్చడం జరిగిందని తెలిపారు. 32 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 250 కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మాణం చేపట్టడం జరిగిందని, వైద్య కళాశాలకు అనుబంధంగా చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు 2 నెలలలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని లక్షెట్టిపేట, చెన్నూరు, బెల్లంపల్లి ప్రాంతాలలో సామాజిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల సిబ్బంది, అధికారులు, పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.....- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....

**మెదక్, నవంబర్ 21(అక్షరకలం):-**

యువత, విద్యార్థులు సహా ప్రతీ ఒక్కరి భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కావాలంటే మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో శుక్రవారం డ్రగ్స్ నిర్మూలన అధికారులు పోలీసు సిబ్బందితో





జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావులు సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రస్తుతం డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకం పెరిగిపోతూ, మహమ్మారి లా సమాజాన్ని , యువతను చెడు మార్గం వైపు నడిపిస్తుందన్నారు. వీటిని అలవాటు చేసుకోవడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు కలుగుతాయనీ,అనేక సందర్భాల్లో మానసిక, శారీరక, సామాజిక పరమైన సమస్యలకు లోను కావాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిసగా మారడం వల్ల వారి కుటుంబాలు, దేశ సమాజం ప్రభావితం అవుతుందనీ తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియోగం వల్ల:ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాలు చూపుతాయనీనేర ప్రవర్తన,తో భవిష్యత్తు అవకాశాలను కోల్పోవాల్సి వస్తుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వృత్తి పరంగా, వ్యక్తిగతంగా, ఆరోగ్యంగా అభివృద్ధి చెందాలంటే మంచి అలవాట్లు అలవర్చుకుని, చెడు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్స్ నిర్మూలన అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం....జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## నవంబర్ 25 లోగా దరఖాస్తులు సమర్పించాలి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరానికి 5 నుండి 9 తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అర్హులైన అభ్యర్థులు నవంబర్ 25 సాయంత్రం 5.00 గంటల





లోగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జూనియర్ కళాశాల, ఖమ్మం నందు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తుతో చెల్లుబాటు అయ్యే కుల, ఆదాయ ధృవీకరణపత్రాలు జతచేయాలని, గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు లక్షన్నర ఆదాయం, పట్టణ ప్రాంతంలో రెండు లక్షల ఆదాయం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులనీ తెలిపారు.విటిజి సెట్ - 2025, బిఎల్ వి సెట్ - 2025 పరీక్ష రాసిన వారు మాత్రమే కాకుండా రాయని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, విటిజి సెట్ - 2025, బిఎల్ వి సెట్ - 2025 రాసిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, పరీక్ష రాయని అనాథలకు మొదట సీట్లు కేటాయించి మిగిలిన వారికి లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.అభ్యర్థుల ఎంపిక నవంబర్ 27న ఉదయం 11.00 గంటలకు టేకులపల్లి టీజీ.ఎస్డబ్ల్యూ. ఆర్.ఎస్. జూనియర్ కళాశాల, డైట్ కళాశాల దగ్గర జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9000498046 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సుప్రీంకోర్టు సూచనలకు విరుద్ధంగా ఉన్న ఎస్సీ వర్గీకరణను ఉపసంహరించుకోవాలి

## మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలి

## చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ఎస్సీల రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలి

## జీవో 99 సవరించి మాలలతో పాటు గ్రూప్ 3 లో ఉన్న 25 కులాలకు న్యాయం చేయాలని

## మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు

## మాలల రణభేరి మహాసభను జయప్రదం చేయలని పిలుపు

**అక్షరకలం నల్గొండ టౌన్**

ఈనెల 23న హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియంలో జరిగే మాలల రణభేరి మహాసభను జయప్రదం చేయాలని మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు లకుమల మధుబాబు పిలుపునిచ్చారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య ఆదేశాల మేరకు శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మాలమహానాడు జిల్లా కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సుప్రీంకోర్టు సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కల తో సరైన డేటా లేకుండా కులాలవారీగా చేసిన ఎస్సీ వర్గీకరణ ప్రభుత్వం వెంటనే ఉప



సంహరించుకోవాలని, రోస్టర్ పాయింట్లు కేటాయింపును పున సమీక్షించి జీవో 99 సవరించి మాలలతో పాటు గ్రూప్ 3 లో ఉన్న మరో 25 కులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగాచేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ప్రస్తుత జనాభా కనుగుణంగా ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని వెంటనే పెంచాలి. పెండింగులో ఉన్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని, మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి1000 కోట్లు నిధులను కేటాయించాలని తెలంగాణలో ఉన్న 40 లక్షల మాలలు, వారి హక్కుల కోసం మాల బిడ్డల భావితరాల భవిష్యత్తు కోసం గత 30 సంవత్సరాలుగా తన ప్రాణాన్ని పణంగా పెట్టి పోరాడుతున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య నాయకత్వంలో రాష్ట్ర అధ్యక్షులు బూర్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయడం కోసం మాలలందరూ ఇంటికో మనిషి, ఊరికో బండి లెక్కన లక్షలాదిగా వచ్చి మాలల భవిష్యత్తు తరాల కొరకు ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నల్గొండ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు జంగాల వీరేందర్, నల్లగొండ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రాయల మౌనిక, జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగమణి, జిల్లా కార్యదర్శి శ్రీలత, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు వెంకన్న, గుర్రంపోడు మండల అధ్యక్షులు సల్వాది ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి జంగయ్య, యూత్ అధ్యక్షులు రజనీకాంత్, శ్రీనివాస్, వెంకటేష్, తిరుమలేశు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో ఘనంగా చెకుముకి సైన్స్ సంబరాలు

**అక్షరకలం మునుగోడు**

చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక మండల స్థాయి సైన్స్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ సుధాకర్ రెడ్డి, చండూరు మున్సిపల్ కమిషనర్ మల్లేశం, టిఆర్ ఫౌండేషన్



చైర్మన్ బొబ్బల టామ్ రెడ్డి (వెంకట్ రామ్ రెడ్డి) జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నమ్మకానికి మూఢనమ్మకానికి, విశ్వాసానికి అంధ విశ్వాసానికి గల తేడాలను విద్యార్థులకు వివరించారు. సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, జరిగే ప్రతి సంఘటన వెనుక సైన్సు దాగి ఉంటుందని వివరించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయికి ఎంపికైన ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలతో పాటు టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ టామ్ రెడ్డి (వెంకట్ రామ్ రెడ్డి) బహుకరించిన జ్ఞాపికలను అతిథులు, అధికారులు కలిసి అందజేశారు. అలాగే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అతిథులకు కూడా జ్ఞాపికలను అందజేశారు.



మండల స్థాయి సైన్స్ సంబరాల్లో భాగంగా నిర్వహించిన చెకుముకి జిల్లా స్థాయి టెస్టులో ఎంపికైన చండూరుకు చెందిన సన్ షైన్ పాఠశాల, చండూరు హైస్కూల్, బోడంగిపర్తి గురుకుల పాఠశాల విద్యార్థులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చండూరు హైస్కూల్ హెచ్ఎమ్ కోటేశ్వర్ రెడ్డి, పుల్లెంల హెచ్ఎమ్ సరస్వతి, సన్ షైన్ పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్, సీనియర్ ఉపాధ్యాయులు బాబమ్మ, వ్యాయామ ఉపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి ఆయా పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

## జిల్లా స్థాయికి ఎంపికైన సన్ షైన్ విద్యార్థులు

**అక్షరకలం మునుగోడు**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ నందు సన్ షైన్ పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి మండల మొదటి ర్యాంకుతో పాటు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుధాకర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ మల్లేశం , టి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, సన్ షైన్ విద్యార్థులైన అక్షిత, జుబియా మెహరీన్, సిరి లకు మెమొంటోలు సర్టిఫికెట్లు అందించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ మండల స్థాయి ర్యాంకుతో పాటు జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ పాఠశాల పేరును రాష్ట్రస్థాయిలో కూడా ర్యాంకు సాధించి అత్యున్నత శిఖరాలకు తీసుకెళ్లాలని అన్నారు. చెకుముకి పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో మూఢనమ్మకాలను పారద్రోలి సైన్స్ పట్ల అవగాహనను పెంపొందించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ ప్రభాకర్ , వివిధ పాఠశాలల అధ్యాపకుల, మండల స్థాయిలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్ళు

**ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





**వలిగొండ నవంబర్ 21 అక్షరకలం:**

కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రతీ పేదవానికి ఇందిరమ్మ ఇల్లు సొంతమవుతుందని,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో చల్ల లావణ్య నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇల్లు లేక పేదలు ఇబ్బందులు పడ్డారన్నారు.రాష్ట్రం ఏర్పడితే దళితులకు మూడు ఎకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూం ఇల్లు,నీళ్లు,నిధులు, నియామకాలు వస్తాయని చెప్పిన కేసీఆర్ ప్రజలను మోసం చేశారన్నారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒక్కోటి అమలు చేస్తున్నారన్నారు.పేదలకు కావాల్సిన ఇల్లు,కడుపు నిండా తినడానికి సన్నబియ్యంతో పాటు అర్హులందరికీ రేషన్ కార్డులు,రైతు భరోసా అందజేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి,మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా,మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం,మాజీ సర్పంచి కావటి మత్స్యగిరి హౌసింగ్ ఏఈ కిరణ్,గ్రామశాఖ అధ్యక్షుడు కావటి నరేష్,కురేళ్ల దేవేందర్,పిసారీ వెంకట్ రెడ్డి,లింగస్వామి,జక్కుల వెంకటయ్య,నర్సింహ,బంగపట్ల నరహరి,గండు నరేష్, ఏనుగుల ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ను చట్టబద్ధతతో అమలు చేయాలి.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,21)**


జిల్లా కేంద్రం లోని అంబేద్కర్విగ్రహం దగ్గర బీసీ జాగృతి సేనరాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్యాదవ్ ఆధ్వర్యంలోస్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు చట్టబద్ధతో కూడుకున్న 42రిజర్వేషన్లను అమలు చేసే వరకు స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేయాలని బ కొవ్వొత్తు లతో నిరసన కార్యక్రమం చేపట్టారు,ఈ కార్యక్ర మానికి అతిథిగా విచ్చేసిన బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో, మరియు విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని హామీ ఇస్తేనే కాంగ్రెస్ పార్టీని నమ్మి అధికారం కట్టబెట్టామని అన్నారు. తీరా అధికారంలోకి వచ్చాక రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని పలుమార్లు ప్రకటించిన ముఖ్యమంత్రి, మంత్రుల బృందం ఇచ్చిన హామీని అమలు చేయకుండా ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని 9వ షెడ్యూల్లో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేకుండా రాజకీయ మైలేజీ కోసం ముఖ్యమంత్రి ఢిల్లీలో ధర్నా చేయడం హాస్య స్పదామని అన్నారు. త్వరలో ప్రారంభమయ్యే శీతాకాల పార్లమెంటు సమావేశాలలో ఇండియా కూటమి పార్లమెంటు సభ్యులతో కలిసి రాహుల్ గాంధీ పార్లమెంటులో ప్రైవేట్ గా బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వం అమలు చేసేలా ఒత్తిడి తేవాలని, రాహుల్ గాంధీ ప్రధానితో మాట్లాడితే, నాలుగు రోజుల్లోనే దేశవ్యాప్తంగా బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు అమలయ్యేలా చర్యలు తీసుకునే అవకాశం రాజ్యాంగం కల్పించిందని రాజ్యాంగ పలాలు కొందరికి మాత్రమే అందడం సామాజిక న్యాస్ఫూర్తిగా విరుద్ధమని అన్నారు. చట్టబద్ధత కూడిన రిజర్వేషన్లు అమలుకై బి ఆర్ ఎస్, బీజేపీ పార్టీ లు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని కోరారు. ప్రజా పాలనతో ప్రజలు ఆనందంగా ఉన్నారని చెబుతున్న ముఖ్యమంత్రి కి దమ్ముంటే



ముందు ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని సవాల్ విసిరారు. పార్టీ రహితంగా జరిగే సర్పంచ్ ఎన్నికలకు పార్టీపరంగా రిజర్వేషన్లు ఇస్తామని ముఖ్యమంత్రి మభ్యపెడితే నమ్మడానికి బీసీలు సిద్ధంగా లేరని బీసీ వ్యతిరేక నిర్ణయం తీసుకుని అన్ని రాజకీయ పార్టీలకు భవిష్యత్తు లేకుండా థీస్ ఈ కార్యక్రమం లో బీసీ జాగృతి సేన నియోజకవర్గం అధ్యక్షులు గణేష్, మద్దూరు మండలఅధ్యక్షులు వెంకటప్ప,కృష్ణ, ధర్మరాజ్ గౌడ్, మచ్చేందర్, గణేష్, ు పాల్గొన్నారు

## నేడే సింగరేణిలో డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 21:**



సింగరేణి సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ, వైద్య సేవల మెరుగుదల వంటి అంశాలపై సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల కార్మికులు పాల్గొనవచ్చునని, సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ, వైద్య సేవల పెంపుదలకు నిర్మాణాత్మక సూచనలు, సలహాలు ఫోన్ ద్వారా పంచుకోవచ్చునని సింగరేణి యాజమాన్యం శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నదలచిన వారు సూచించిన సమయంలో 040-23311338 నెంబర్ కు కాల్ చేయాల్సి ఉంటుంది.

## కాంట్రాక్ట్ కార్మికులందరికి ఈఎస్ఐ అమలు చేయాలి

**ఈఎస్ఐ లో 21 వేల సీలింగ్ ఎత్తివేయాలి**

**సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్**



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 21:**

కార్మికులకు ఈఎస్ఐ అమలులో వేతనాలపై 21 వేల సీలింగ్ ఎత్తివేయాలని, అదేవిధంగా సింగరేణిలో సెక్యూరిటీ, కన్వేయన్స్ డ్రైవర్లు, సూపర్వైజర్ లతో సహా అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాలోని సింగరేణి శ్రీరాంపూర్ ఓసిపి లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈఎస్ఐ అమలు చేయడానికి కార్మికుల వేతనంపై 21 వేల సిలింగ్ ను కేంద్ర ప్రభుత్వం విధించిందని, ఫలితంగా 21 వేల వేతనం దాటిన స్కిల్డ్ కార్మికుల పైన సెక్యూరిటి, కన్వేయన్స్ డ్రైవర్స్, సూపర్ వైజర్స్ లకు ఈఎస్ఐ అమలు కాకుండా పోతుందని తెలిపారు. వాస్తవంగా ఈ కార్మికులు వేతనం ప్రకారం 21 వేలు దాటినప్పటికీ సంవత్సరానికి ఒక సారి చెల్లించాల్సిన బోనస్ ను ప్రతి నెలా వేతనంలో కలిపి చెల్లించటంతో వీరంతా వేతనం సీలింగ్ దాటారని, దీంతో ఈ కార్మికులకు సింగరేణి ఆసుపత్రిలో కుటుంబ సభ్యులకు వైద్యం అందించక, ఇటు ఈఎస్ఐ అమలు చేయకపోవడంతో వీరంతా వైద్యానికి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2017లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈఎస్ఐ అమలుకు వేతనం సీలింగ్ ను నిర్ణయించిందని, గత 10 సంవత్సరాలుగా వేతనం సీలింగ్ ను మార్చి లేదని, ఫలితంగా లక్షలాది మంది కాంట్రాక్టు కార్మికులు ఈఎస్ఐ సదుపాయాన్ని కోల్పోతున్నారన్నారు. యాజమాన్యాలకు మేలు చేసే క్రమంలో బాగంగా కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్ లపై వున్న సీలింగ్ లను మార్చడం గాని తొలగించడం గాని గత 10 సంవత్సరాలుగా చేయడం లేదని విమర్శించారు. యాజమాన్యాల లాభాలపై లేని సీలింగ్ కార్మికుల సంక్షేమానికి ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణం ఈఎస్ఐ, పిఎఫ్, ఈఎస్ఐ బోనస్ లపై వున్న సీలింగ్ లను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి గట్టు మహేందర్, సిఐటియు కన్వేయన్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కాసీపేట రాజేశం, సంపత్ రావు, నాయకులు కలవేని సతీష్, రాజాలింగు, విద్యాసాగర్, రాఘవేంద్ర, సురేష్, వినయ్, శ్రీనివాస్, శ్రీధర్, ప్రదీప్, కుమార్, ఖాజా, వెంకటేష్, నవీన్ లు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో ఐక్యత మార్చ్ పాదయాత్ర

**ఇంచార్జ్ జిల్లా యువజన అధికారి శైలి బెల్లాల్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 21:**

సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐక్యత మార్చ్ కార్యక్రమంలో భాగంగా నేడు శనివారం ఉదయం 9:30 గంటలకు జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం




వరకు ఏక్ భారత్ - ఆత్మ నిర్భర్ భారత్ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇన్చార్జి జిల్లా యువజన అధికారి, మేరా యువ భారత్ ఉమ్మడి జిల్లా అధికారి శైలి బెల్లాల్ ప్రకటనలో తెలిపారు. అధికారులు, అనధికారులు, యువతీ యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## క్రీడా స్ఫూర్తితో పోటీలను విజయవంతం చేయండి

**సోక్లస్ట్ - 2025 క్రీడలను ప్రారంభించిన ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ**



**అక్షర కలం, మందమర్రి నవంబర్ 21:**

క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో సోక్లస్ట్ ఆటల పోటీల్లో పాల్గొని, తమ ప్రతిభను కనబరచాలని ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. సింగరేణి ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో శుక్రవారం సింగరేణి ఆఫీసర్స్ క్లబ్ షటిల్, టేబుల్ టెన్నిస్, టెన్నికాయిట్ (సోక్లస్ట్) - 2025 క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ, ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు శ్రీవాణి లు ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా నుండి విచ్చేసిన సింగరేణి అధికారులకు, వారి కుటుంబ సభ్యులకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, ఈ సోక్లస్ట్ పోటీలు నవంబర్ 21 నుండి 23 వరకు నిర్వహించడం జరుగుతుందని, నవంబర్ 23న నిర్వహించు బహుమతి ప్రధానోత్సవంతో కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. నవంబర్ 23 నిర్వహించు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి సింగరేణి సీఎండి ఎన్ బలరాం ముఖ్య అతిథిగా హాజరుకానున్నారన్నారు. సింగరేణి సిఎండి ఎన్ బలరాం ఆదేశాల మేరకు ఈ సంవత్సరం సోక్లస్ట్ ఆటలలో షటిల్, టేబుల్ టెన్నిస్, టెన్నికాయిడ్ తో పాటు లాన్ టెన్నిస్ ను సైతం కొత్తగా చేర్చడం జరిగిందని, ఈ ఆటలకు అనుమతి ఇచ్చిన సింగరేణి సిఎండి ఎన్ బలరాం, సంస్థ డైరెక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జిఎం కె రఘుకుమార్, శ్రీరాంపూర్ ఏరియా జిఎం ఎం శ్రీనివాస్, బెల్లంపల్లి ఏరియా జిఎం ఎం విజయభాస్కర్ రెడ్డి, ఏరియా ఎస్ఓటు జిఎం జి లలితేంద్రప్రసాద్, సీఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, సోక్లస్ట్ కోఆర్డినేటర్, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదీర్, డీజిఎం పర్సనల్ అశోక్, అన్ని ఏరియాలో సీనియర్ అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సామూహిక వందేమాతరం గీతాలాపన

**అక్షర కలం, మందమర్రి నవంబర్ 21:**



వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ఆదిల్ పేట గ్రామంలోని చౌరస్తాలో సామూహిక వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి మండల బిజెపి నాయకులు గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, బ్రిటిష్ పాలనలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయడానికి, దేశ ప్రజలను ఐక్యం చేయడానికి బంకిం చంద్ర ఛటర్జీ ఈ వందే మాతరం గీతం రచించడం జరిగిందని గుర్తు చేశారు. వందేమాతరం గీతం దేశ ప్రజల్లో దేశ భక్తిని పెంపొందిస్తూ, పోరాట స్ఫూర్తిని రగిలించిందన్నారు. ఎందరో మహనీయుల ప్రాణ త్యాగల వలన నేడు దేశానికి స్వాతంత్ర్యం లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డివి దీక్షితులు, దేవరనేని సంజీవరావు, గిర్నేటి జనార్ధన్, వంజరి వెంకటేష్, పెంచాల రంజిత్, దుర్గం మల్లేష్, బోర్లకుంట లక్ష్మణ్, ఎనుగందుల రాజయ్య, ధారవేణి రవి, కాపురపు వినయ్, రాచర్ల మహేందర్, కొమురోజు రాము, సుంకరి ప్రవీణ్, ఎనుగందుల సత్యం పాల్గొన్నారు.

## డాగ్ స్క్వాడ్, హంటర్ డాగ్ తో నేరస్తుల గుర్తింపు



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 21:**



అడవుల్లో ఎవరైనా అక్రమంగా చెట్లు నరికిన, వన్యప్రాణుల కొరకు విద్యుత్ వైర్లు, ఉచ్చులు అమర్చిన, వన్యప్రాణుల మాంసాన్ని విక్రయించిన, కొనుగోలు చేసిన, డాగ్ స్క్వాడ్, హంటర్ డాగ్ తో నేరస్తులను గుర్తించి, అటవీ చట్టం, వన్యప్రాణుల సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని మంచిర్యాల ఎఫ్డిఓ కే సర్వేశ్వర్ తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలం మంచిర్యాల రేంజ్ పరిధిలోని కుందారం సెక్షన్ పరిధిలోని కిస్టాపూర్, వేలాల గ్రామాల్లో ఎఫ్డిఓ సర్వేశ్వర్ పర్యవేక్షణలో రేంజ్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం ఆధ్వర్యంలో అడవులు, వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడవుల సంరక్షణ, వన్యప్రాణుల భద్రత, అటవీ చట్టం - 1967 వన్యప్రాణుల సంరక్షణ చట్టం - 1972 తదితర పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు రామకృష్ణ సర్కార్, ఏ సతీష్, భగవంతరావు, ముజుబుద్దిన్, బీట్ అధికారులు శ్రీధం పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం....జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### నవంబర్ 25 లోగా దరఖాస్తులు సమర్పించాలి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరానికి 5 నుండి 9 తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అర్హులైన అభ్యర్థులు నవంబర్ 25 సాయంత్రం 5.00 గంటల లోగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జూనియర్ కళాశాల, ఖమ్మం నందు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తుతో చెల్లుబాటు అయ్యే కుల, ఆదాయ ధృవీకరణపత్రాలు జతచేయాలని, గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు లక్షన్నర ఆదాయం, పట్టణ ప్రాంతంలో రెండు లక్షల ఆదాయం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులనీ తెలిపారు.విటిజి సెట్ - 2025, బిఎల్ వి సెట్ - 2025 పరీక్ష రాసిన వారు మాత్రమే కాకుండా రాయని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, విటిజి సెట్ - 2025, బిఎల్ వి సెట్ - 2025 రాసిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, పరీక్ష రాయని అనాథలకు మొదట సీట్లు కేటాయించి మిగిలిన వారికి లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల ఎంపిక నవంబర్ 27న ఉదయం 11.00 గంటలకు టేకులపల్లి టీజీ.ఎస్డబ్ల్యూ. ఆర్.ఎస్. జూనియర్ కళాశాల, డైట్ కళాశాల దగ్గర జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9000498046 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు మంత్రి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...

### - కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి...

**కొల్చారం,నవంబర్ 21(అక్షరకలం):-**




మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి చెక్కులను నర్సాపూర్ నియోజకవర్గ చెందిన సాయి ఫంక్షన్ హాల్ శనివారం మధ్యాహ్నం కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని, తప్పకుండా కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

**అక్షరకలం నల్గొండ టౌన్**

తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణ అన్న పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో కలెక్టరేట్ ముందు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఎన్నికలకు పోవాలని చట్ట బదత్త కల్పియాలనే నినాదంతో శుక్రవారం పెద్ద ఎత్తున ధర్నా




కార్యక్రమం చేపట్టడం జరిగింది. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ జేఏసీ చైర్మన్ ప్రసన్న మాట్లాడారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరం గడిచిన 42 శాతం స్థానిక సంస్థలు రిజర్వేషన్ల గురించి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణ ఇతర సంఘాలు మేధావులు ప్రతిపక్ష నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన సందర్భంలో అసెంబ్లీలో ఏక తీర్మానం చేసి గవర్నర్ కు, రాష్ట్రపతికి ప్రధానమంత్రి కి పంపించడం జరిగింది. కొంతమంది బీసీ సంఘాలను తీసుకొని పెద్ద ఎత్తున హడావుడి చేసి ప్రధానమంత్రిని హైదరాబాదుకు రప్పిస్తానన్న ముఖ్యమంత్రి 56 సార్లు ఢిల్లీకి పోయి ఒక్కసారి కూడా ప్రధానితో చర్చించకపోవడం విచారకరమన్నారు. కేంద్రం రాష్ట్రాలకు 243డి 6 ఆర్టికల్ ప్రకారం స్వయప్రత్పతి 42 శాతం స్థానిక సంస్థలు రిజర్వేషన్లు ఇవ్వడానికి పూర్తి అధికారం ఉన్నది. కానీ విద్య, ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ఇవ్వాలంటే కేంద్రం పార్లమెంట్లో బిల్లు పెట్టి 9వ షెడ్యూల్లో చేరిస్తే తప్ప దానికి చట్టబద్రత రాదు. 3500 కోట్ల రూపాయలు సాకు చూసి అభివృద్ధి కుంటుబోతుందని చెప్పి స్థానిక సంస్థ రిజర్వేషన్ల కోసం తర్వాత జెడ్పిటిసి ఎంపిటిసి లకు ఎన్నికలకు నిర్వహిస్తామని చెప్పడం చాలా దారుణం. ఇప్పటికైనా స్థానిక సంస్థల రిజర్వేషన్లు చట్టబద్రత కల్పించేంతవరకు ఎన్నికలకు పోకూడదని నల్గొండ బీసీ సంక్షేమ సంఘం పక్షాన డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఏవో కు విన్నతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయిత గోనీ జనార్దన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు, బక్కతట్ల వెంకన్న యాదవ్, కట్టబోలు బీపేందర్, మచ్చ నాగరాజు యాదవ్, తిరుపతయ్య గౌడ్, పుట్ట వెంకన్న గౌడ్, కర్నాటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ పోటీలో విద్యార్థుల ప్రతిభ

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,21)**

మరికల్ : నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ని నోబుల్ టాలెంట్ హై స్కూల్ విద్యార్థి,చెన్నైలో ఈ నెల 16 జరిగిన అబాకస్ కాంపిటీషన్ లో ఇంటర్నేషనల్ ప్రాడజీ 2025 గా సెలెక్ట్ అయిన సందర్భంగా మరికల్ నోబుల్ హై స్కూల్ విద్యార్థి పి. నిదిష్ సాయి, 5 వ తరగతి అప్పంపల్లి గ్రామం, విద్యార్థికి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో



కరస్పాండెంట్ అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ నవనీత, ఉపాధ్యాయులు జ్యోతి, రేణుక.రఘు.సాధిక్.యం. అనిల్ కుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేయడం, మరియు సన్మానించడం జరిగింది.

# తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 21:**



తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా కృషి చేస్తుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని దండేపల్లి మండల కేంద్రంలో గల వెంకటేశ్వర కాటన్ మిల్లు లో సిసిఐ ద్వారా



చేపట్టిన పత్తి కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ, తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎకరానికి 14 నుండి 16 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ప్రభుత్వ నిబంధనలలో పేర్కొన్న 7 క్వింటాళ్ల అంశాన్ని సడలించి రైతులు ముందుగా నమోదు చేసుకున్న ప్రకారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిఎండి తో మాట్లాడి ఎల్ 1, ఎల్2, ఎల్3 అంశాలకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో కేటాయించిన 10 కొనుగోలు కేంద్రాలలో 6 కేంద్రాలు ప్రారంభించబడి కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతిరోజు 4 నుండి 5 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసారి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ సంవత్సరం క్వింటాల్ పత్తికి 8 వేల 110 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా అవాస్తవ ప్రచారాన్ని మానుకొని రైతు సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా 7 క్వింటాళ్ల అంశాన్ని పరిశీలించి రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసే దిశగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అధిక దిగుబడి సాధించిన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసి ధ్రువీకరించుకోవాలని, పంట ఉత్పత్తి ఆధారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో చెన్నూరు, లక్షెట్టిపేట, బెల్లంపల్లి ప్రాంతాలలో కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, జైపూర్ ప్రాంతంలో కొనుగోలు ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతులకు లబ్ధి చేకూరేలా పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని, కౌలు రైతులు తమ పట్టాదారుల సమన్వయంతో వ్యవసాయ విస్తరణాధికారుల వద్ద వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ధృవపత్రాలు జారీ చేసే సమయంలో అధికారులు జాగ్రత్త వహించాలని, వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే టిఆర్ జారీచేసి పత్తి కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత సమయానికి కొనుగోలు కేంద్రాలకు నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని తీసుకువచ్చే విధంగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అధికారులపై ఏసీబీ అధికారుల నజర్

**పలు శాఖల అధికారులపై దృష్టి**

**ఏసీబీ అధికారులకు పట్టుబడుతున్న జంకని ప్రభుత్వ ఉద్యోగులు**

**అక్రమ సంపాదనకు అడ్డాగా మారుతున్న పలు ప్రభుత్వ శాఖలు**

**అవినీతి సొమ్ము కోసం అధికారులు తహతహలాడటం విడ్డూరం**

**పైసలు లేనిదే కాని పనులు**

**వెనక్కి తగ్గని అవినీతి అధికారులు**

**అవినీతి అధికారులపై ఏసీబీ నజర్**

ఎటు చూసినా అవినీతి మయం. చేయి తడిపితేనే పనులు జరుగుతున్న పరిస్థితి అన్ని ప్రాంతాల్లో కనిపిస్తుంది. ఇటీవల వివిధ శాఖల్లో అవినీతి అధికారులు ఏసీబికి దొరికిపోతున్నప్పటికీ ఎటువంటి భయం లేకుండా అధికారులు అవినీతికి పాల్పడుతూనే ఉన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి విచ్చలవిడిగా పెరుగుతుండటంతో గతంలో ఎన్నడు లేని విధంగా ఏసీబి అధికారులు తమ దూకుడు ప్రదర్శిస్తూ అవినీతి అధికారుల భరతం పడుతున్నారు.

**మెదక్ , నవంబర్ 21(అక్షర కలం):-**




కొన్ని ప్రభుత్వ శాఖలు అవినీతికి అడ్డాగా మారుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పలు ప్రభుత్వ కార్యాలయాలలో దాడులు జరుగుతున్నా... కొందరు ప్రభుత్వ అధికారులు పట్టుబడుతున్నా.. వివిధ శాఖల్లో అవినీతి ఆగని పరిస్థితి కనిపిస్తుంది. ప్రధానంగా కొన్ని శాఖల్లో అవినీతి మితిమీరిపోయిందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

### హెచ్చరికలు వస్తున్నా...:

ప్రభుత్వం నుండి ఎన్ని హెచ్చరికలు వచ్చినా అవినీతికి అడ్డుకట్ట వేయలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ప్రధాన శాఖల్లో అవినీతి పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే



అనేక ప్రాంతాల్లో అవినీతిపరులైన అధికారులపై అనేకమంది ఫిర్యాదులు చేశారు. చిన్న పని కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తే చేయి తడపంది పనులు జరగని పరిస్థితి ఏర్పడింది. లక్షల రూపాయలు జీతం తీసుకుంటున్నప్పటికీ అవినీతి సొమ్ము కోసం అధికార యంత్రాంగం తహతహలాడటం విడ్డూరంగా ఉంది.

### అవినీతి ఊడల శాఖలివే...:

రాష్ట్రవ్యాప్తంగా గతంలో అనేక స్వచ్ఛంద సంస్థలు సర్వేలు నిర్వహించిన నేపథ్యంలో ఎక్కువగా అవినీతి ఉన్న శాఖలను గుర్తించారు. రెవిన్యూ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, పంచాయతీ శాఖ, రోడ్డు భవనాల శాఖ, ఇరిగేషన్ శాఖ, విద్యుత్ శాఖ, రవాణాశాఖ, విద్యా శాఖలో అవినీతి ఎక్కువగా ఉందని గుర్తించారు. ఈ శాఖలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించవలసిన అవసరం ఉంది.

### పైసలు లేనిదే కాని పనులు...:

రెవెన్యూ శాఖలో అనేక ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయానికి వెళ్తే దళారుల ప్రమేయం లేకుండా పనులు జరగని పరిస్థితి కనిపిస్తుంది. కార్యాలయంలో క్రింది స్థాయి నుండి పై స్థాయి అధికారుల వరకు అవినీతి పెరిగిపోయిందని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యుత్ శాఖలో కనపడని అవినీతి రాజ్యమేలుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతుల నుండి విద్యుత్ పోల్ ఏర్పాటు, మీటర్ల ఏర్పాటు తదితర పనుల కోసం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పంచాయతీ శాఖలో అవినీతికి అంతే ఉండని పరిస్థితి ఏర్పడింది. అనేకమంది పంచాయతీ కార్యాలయానికి వెళ్లాలంటే భయపడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల నుండి అనేక పనులకు పెద్ద ఎత్తున సొమ్ము చెల్లించుకోవలసిందేనని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రవాణా శాఖలో అవినీతి ఏజెంట్లు ద్వారా గుట్టు చప్పుడు కాకుండా సాగిపోతుంది. పాఠశాలలకు ఫిట్నెస్ లేని బస్సులు నడపాలంటే చేయి తడపాల్సిందే.

### వెనక్కి తగ్గని అవినీతి అధికారులు...:

రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో అవినీతి అధికారులపై దాడులు జరుగుతున్నప్పటికీ అవినీతి అధికారులు వెనక్కు తగ్గని పరిస్థితి కనిపిస్తుంది. ప్రతిరోజు ఏదో ప్రాంతంలో అవినీతి అధికారులు దొరికిపోతున్నారు. అనేక ప్రభుత్వ కార్యాలయాలు అవినీతి తిమింగలాలకు అడ్డాగా మారుతున్నాయి. గత కొంతకాలంగా అనేక శాఖలపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి అనేకమందిని పట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అనేకమంది అవినీతిపరులైన అధికారులపై సామాజిక కార్యకర్తలు ఫిర్యాదులు చేశారు. ఇటీవల జరిగిన అనేక సంఘటనలు ఇందుకు అద్దం పడుతున్నాయి.

### అవినీతి అధికారులపై ఏసీబీ నజర్...:



ఇటీవల కాలంలో అనేక శాఖలపై అవినీతి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఏసీబీ అధికారులు దృష్టి సారించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతో ఏసీబీ అధికారులు దూకుడుగా దాడులు చేస్తున్నారు. ఆయా శాఖల అవినీతి అధికారుల జాబితా ఏసీబీ అధికారులు తయారు చేసినట్లు సమాచారం.

అక్షరకలం

# 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్.

### వ్యవసాయాన్ని సుస్థిరత రంగంగా తీర్చిదిద్దే దిశగా కీలక అడుగు

### రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్.

**అక్షర కలం, కొండమల్లేపల్లి.**

కొండమల్లెపల్లి మండలం గాజీనగర్ తండాలో 3 కోట్లు 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి నేడు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ రంగం సుస్థిరంగా అభివృద్ధి చెందేందుకు స్థిరమైన విద్యుత్ సరఫరా అత్యంత కీలకం అని, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గాజీనగర్ ప్రాంతంలో ఉన్న లో వోల్టేజ్ సమస్యను పూర్తిగా నివారించి, రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడం తమ ప్రథమ కర్తవ్యమని తెలిపారు. ఒక సంవత్సరంలో దేవరకొండ నియోజకవర్గానికి 7 సబ్ స్టేషన్లు మంజూరు



చేయించామని, అందులో పోగిళ్ళ, మేడారం, గాజీనగర్ సబ్ స్టేషన్ పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. దేవరకొండ నుండి గాజీనగర్ డబుల్ రోడ్ నిర్మాణం, గాజీనగర్ నుండి షాకవెల్లి వరకు మట్టిరోడ్డు నిర్మించడంతో పాటు, గాజీనగర్ నుండి మల్లేపల్లి వరకు జరుగుతున్న రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా, గాజీనగర్ గ్రామంలో సీసీ వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పెండ్లిపాకల ప్రాజెక్టు అభివృద్ధి కారణంగా 100 మీటర్ల పరిధిలో ప్రభావితమయ్యే 40 కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్‌లో పునరావాసం కల్పిస్తామని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ విద్యాసాగర్, ఏడి సైదులు, ఏఈ లక్కిదాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, టీపీసీసీ సభ్యులు డా. వేణుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, నాయకులు యుగంధర్ రెడ్డి, మేకల శ్రీనివాసులు, యాదగిరి, కాసర్ల వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నర్సాపూర్ నియోజకవర్గానికి మెదక్ జిల్లా జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి రాక....

### - కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్....

**కొల్చారం,నవంబర్ 21(అక్షరకలం):-**



నేడు నర్సాపూర్ పట్టణంలో శ్రీ సాయి కృష్ణ గార్డెన్ లో మధ్యాహ్నం 2: 00 గంటలకు మెదక్ జిల్లా ఇన్చారి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి గారి చేతుల మీదుగా కొల్చారం మండలానికి మంజూరైన 62 కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుంది, అలాగే మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఉంటుందని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ లు తెలిపారు. ఈ సందర్భంగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు యువజన కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అందరూ కూడా తప్పకుండా హాజరు కాగలరని మనవి. మండలంలోని ప్రతి గ్రామం నుండి మి గ్రామాలకు మంజూరైన కళ్యాణ్ లక్ష్మి మరియు షాది ముబారక్ మంజూరైన లబ్ధిదారులను తీసుకురావలసిందిగా ఆయన అన్నారు. కార్యక్రమం చాలా ఎంతో ప్రతిష్టాత్మమైనది కాబట్టి ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మల్లేశం గౌడ్ తెలిపారు.

# చిత్తడి నేలల జాబితాను సిద్ధం చేయాలి





## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,21)**

నారాయణ పేట జిల్లాలో చిత్తడి నేలల ( వెట్ ల్యాండ్స్) జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో చిత్తడి నేలల (సంరక్షణ మరియు నిర్వహణ) నియమాలు, 2017 ప్రకారం తడి భూముల నోటిఫికేషన్ - రాష్ట్ర ఉత్తర్వులలో చిత్తడి నేలల సర్వే, సరిహద్దులు మరియు నోటిఫికేషన్ కోసం జిల్లా తడి భూముల కమిటీ ఏర్పాటు చేశారు. ఆ కమిటీకి చైర్మన్ గా అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి 3 నెలల్లోపు జిల్లాలోని అన్ని చిత్తడి నేలల జాబితాను సిద్ధం చేయాలని, 6 నెలల్లోపు తెలియజేయవలసిన చిత్తడి నేలల జాబితాను సిద్ధం చేయాలని ఆమె తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం నియంత్రణ కోసం, వాటి సంక్షిప్త పత్రాల ఆధారంగా గుర్తించబడిన చిత్తడి నేలలను సిఫార్సు చేయాలన్నారు. ఒక సంవత్సరం లోపు అన్ని చిత్తడి నేలల సమగ్ర డిజిటల్ జాబితాను సిద్ధం చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే నోటిఫైడ్ చిత్తడి నేలలు వాటి ప్రభావ జోన్లలో నియంత్రించాల్సిన మరియు అనుమతించాల్సిన కార్యకలాపాల సమగ్ర జాబితాను అభివృద్ధి చేయాలని చెప్పారు. నిషేధిత కార్యకలాపాల జాబితాకు ఏవైనా చేర్పులు ఉంటే సిఫార్సు చేయాలన్నారు. నోటిఫై చేయబడిన ప్రతి తడి భూములకు సమగ్ర నిర్వహణ ప్రణాళికను సమీక్షించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. చిత్తడి నేలలు (సంరక్షణ మరియు నిర్వహణ) నియమాలు, 2017 ప్రకారం నిర్దేశించిన విధంగా తడి భూముల నోటిఫికేషన్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి జిల్లాలో ఒక జిల్లా తడి భూముల కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ హైదరాబాద్ ప్రధాన అటవీ సంరక్షణాధికారి అభ్యర్థన మేరకు నారాయణ పేట జిల్లా చిత్తడి నేలల కమిటిని ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. కాగా ఈ కమిటీకి చైర్మన్ గా జిల్లా కలెక్టర్,కన్వీనర్ మెంబర్ గా జిల్లా అటవీ శాఖ అధికారితో పాటు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్లతో కూడిన 7 మంది సంబంధిత శాఖల అధికారుల బృందం కమిటీ ఉండనుంది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారి బ్రహ్మ నంద రెడ్డి పాల్గొన్నారు.

# గంగపుత్రుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి తుమ్మలకు, జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించిన గంగపుత్ర సంఘం ఖమ్మం జిల్లా నాయకులు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





ప్రపంచ మత్స్యకార దినోత్సవ సందర్భంగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని, ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ గారిని ఖమ్మం జిల్లా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రంలో గంగపుత్ర సంఘ భవనానికి స్థలం కేటాయించాలని, గంగపుత్రులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహకరించాలని, 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు గీత కార్మికులకు చేనేత కార్మికులకు ఇస్తున్న విధంగా ఆసరా పింఛను వర్తింపజేయాలని, 18 సంవత్సరాలు నిండిన గంగపుత్ర యువకులకు బేషరతుగా స్కిల్ టెస్ట్ లేకుండా సభ్యత్వాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా బెస్త కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు ఏర్పాటు చేయాలని, చేపల మార్కెట్లు ఉచితంగా కేటాయించాలని, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారికి దొంగ కుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఖమ్మం సొసైటీకి త్వరలో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయాలని కోరారు. గంగపుత్రులకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని మంత్రి తుమ్మలకు వినతి . ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబడినటువంటి బెస్తలకు ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బెస్తలకు టికెట్లు కేటాయించి గెలిపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేశబోయిన మంగారావు, కోశాధికారి పెద్దపల్లి సుధాకర్, నగర అధ్యక్షుడు చేతి కృష్ణ, మాజీ కౌన్సిలర్లు సింగం అంజయ్య వంగాల వెంకట్, నాయకులు కందర బోయిన మురళి, కన్నం రమేష్, గోధుమల శ్రీనివాసరావు, కన్నం నరేందర్, మోసం యుగంధర్, సోమనబోయిన కుమార్, డోలి ప్రేమ్ సాగర్, సింగరపు త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి నింపేలా శతాబ్ది సభ: బాగం

### -ఖమ్మంలో సిపిఐ ప్రదర్శన

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం: వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో అనేక పోరాట విజయాలను సాధించామని ఆ విజయాలను, పోరాట ఘట్టాలను -నేటి తరానికి తెలియజేస్తూ స్ఫూర్తి నింపేలా శతాబ్ది ఉత్సవ ముగింపు సభను నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ



సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. ఖమ్మం జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీకి ఒక ప్రత్యేక స్థానం ఉందని ఆయన అన్నారు. గద్వాల్లో బయలుదేరిన -జాతా ఖమ్మంలోకి ప్రవేశించిన సందర్భంగా సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ప్రకాష్నగర్ బ్రిడ్జి వద్ద ఘన స్వాగతం పలికారు. ఖమ్మం పుర - వీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన పాత బస్టాండుకు చేరుకున్న తర్వాత తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ రాజ్యసభ-సభ్యులు నల్లమల గిరిప్రసాద్ విగ్రహానికి శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం పూలమాల వేసి నివాళు లర్పించగా పార్టీ పతాకాన్ని -బాలనర్సింహా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమానికి ఒక ప్రత్యేకత ఉందని -నాటి సాయుధ పోరాటం నుంచి మలిదశ తెలంగాణ పోరాటం వరకు కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాటాలు, త్యాగాలు -అసామన్యమైనవన్నారు. భారతదేశంలో ఎక్కడలేనివిధంగా సిపిఐ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో భూ పోరాటాలు జరిగాయని వేలాది మందిని జైళ్లలో బంధించిన భూ పోరాటాలను నడిపిన చరిత్ర ఖమ్మంజిల్లా సిపిఐ సొంతమన్నారు. ఒక పక్క ప్రజల హక్కుల కోసం పోరాడుతూనే మరో పక్క జిల్లా అభివృద్ధి కోసం, జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాల కోసం పోరాడామని ఆయన తెలిపారు. డిసెంబర్ 26న జరిగే సభకు లక్షలాది -మంది హాజరు కానున్నారని ఈ చారిత్రిక సభ ఖమ్మం జిల్లా రాజకీయాలలో చిరస్థాయిగా నిలిచిపోనుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ -సలాం, బిజి క్లెమెంట్, కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యనాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, ఏరియా కార్యదర్శులు నూనె శశిధర్, శింగు నర్సింహారావు, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, -ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, మహిళా సమాఖ్య నాయకురాలు తాటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# వనజీవి కీర్తిని విశ్వావ్యాప్తం చేసేందుకే బయోపిక్..

### సినీ నడుటు బ్రహ్మాజీ, దర్శకుడు వేముగంటి

### -ఖమ్మంలో వనజీవిరామయ్య సినిమా షూటింగ్ ప్రారంభం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



చెట్లే సమస్త జీవకోటి మనుగుడకు ప్రాణాధారంగా తలచి, తన తుది శ్వాస వరకు మొక్కలు నాటుతూ జీవితాన్ని గడిపిన పద్మశ్రీ వనజీవి రామయ్య ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో వనజీవిరామయ్య పేరుతో ఆయన జీవిత చరిత్రను చిత్రంగా రూపొందిస్తున్నట్లు సినీ ధర్శకుడు వేముగంటి, నటుడు బ్రహ్మాజీ పేర్కొన్నారు. శుక్రవారం నగర శివారు ఇల్లెందురోడ్డులో గల నేచర్ వ్యాలీ వెంచర్లో వనజీవిరామయ్య చిత్ర షూటింగ్ ప్రారంభమైంది. దీనికి నగర మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్య అతిధిగా పాల్గొని క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో డైరెక్టర్ వేముగంటి, నటుడు బ్రహ్మాజీలు మాట్లాడారు. కుటుంబాన్ని కంటే మొక్కలను పెంచడం కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుబావుడు వనజీవి రామయ్య అన్నారు. అటువంటి గొప్పవ్యక్తి ఆధర్మాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉండన్నారు. ప్రకృత పరిరక్షణ ఫిల్మ్ ఈ బాధ్యతను తీసుకుందన్నారు. ఇన్నాళ్లూ చేసిన క్యారెక్టర్లు అన్నింటికీ చిన్నంగా ప్రస్తుతం వనజీవిరామయ్య పాత్ర ఉటుందని నటుడు బ్రహ్మాజీ పేర్కొన్నారు. సొసైటీకి ఏమైనా చేయాలనే ఉద్దేశంతో ఏమీ ఆశించకుండా స్టోరీ వినగానే ఉచితంగా గొప్పవ్యక్తి జీవిత వ్యక్తి పాత్రను సినిమాగా చేసేందుకు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ సినిమాను ఆస్కార్ స్థాయికి తీసుకెళ్లేలా తీస్తున్నట్లు డైరెక్టర్ వేముగంటి పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వనజీవి రామయ్య సతీమణి పాత్రలో చేసే మహిళా నటి నాగరాణి, వనజీవి రామయ్య సతీమణి జానకమ్మ, నిర్మాతలు చంద్రశేఖర్, రమణ, మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్, గేయ రచయిత గుణాయాది, సరిపూడి సతీష్, మట్టా సతీశ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్య రంగ సమస్యలు పరిష్కరించాలి.

**చెన్నూరు నవంబర్ 21 అక్షర కలం ప్రతినిధి:-**



చెన్నూర్ నియోజకవర్గం జైపూర్ కేంద్రంలో పిడిఎస్యు చెన్నూర్ ఏరియా మహాసభ నిర్వహించి, నూతన కమిటీ ఎన్నుకున్నారు. పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు పి. సికిందర్ ఆధ్వర్యంలో సభను ప్రారంభించగా ముఖ్య వ్యక్తులుగా పిడిఎస్యు జిల్లా ఇంచార్జి డి. బ్రహ్మానందం, జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్ ఈ మహాసభల సందర్భంగా శుక్రవారం మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాల అవలంబిస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉదయం గ్రామీణ ప్రాంతం నుండి వచ్చి సాయంత్రం వరకి కళాశాలలో ఉన్నప్పటికీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పెడతానని కమిటీలు వేసినప్పటికీ మాటలకే పరిమితమైంది తప్ప ఎక్కడ అమలు గాని పరిస్థితి ఉంది. ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలని డిమాండ్ చేశారు. గురించి పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### కలెక్టర్ కార్యాలయంలో ఏఓ కు టిడబ్ల్యూజెఎఫ్ వినతి



అక్షరకలం నల్గొండ టౌన్

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్యాలయంలోని పరిపాలన అధికారి మోతిలాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి. అయూబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడు సంవత్సరాలుగా అక్రిడేషన్ కార్డులు ఇవ్వకపోగా దానిని రెన్యువల్ చేసుకుంటూ పోతున్నారని చెప్పారు. ఈ మూడేళ్ల కాలంలో అనేక మంది జర్నలిస్టులు చేర్పులు మార్పులు జరిగాయని దాని వలన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ రాక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే కొత్త అక్రిడేషన్ కార్డు జారీ చేసే విధంగా విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాల వారీగా అక్రిడేషన్ కమిటీలను నియమించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. మండలాల వారిగా పని చేసే జర్నలిస్టులకు మండల కేంద్రాలలో ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డులు ప్రైవేట్, కార్పొరేటర్ ఆసుపత్రిలో చెల్లుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఆ కార్డుల వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని జర్నలిస్టు లకు హెల్త్ కార్డులు అన్ని ప్రభుత్వ కార్పొరేట్ ఆసుపత్రులలో చెలుబాట అయ్యే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50% ఫీజు రైతు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా జర్నలిస్టులకు విధులు ముగించుకుని రాత్రి వేళలో ఇంటికి వెళ్లే సమయంలో రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేసి సమస్యలు త్వరత గతంగా పూర్తి అయ్యేలా చూడాలని కోరగా ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపిస్తానని ఏవో మోతిలాల్ తెలిపారు ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర నాయకులు సాదత్ అలీ, వరుణ, జిల్లా నాయకులు పుష్పలత, ఖాజా నాజీముద్దీన్, నరేందర్ రెడ్డి, నాగయ్య, రామకృష్ణ, ాల్గొన్నారు.

## విద్యార్థుల విజ్ఞాన వికాసం కోసమే చెకుముకి సైన్స్ సంబరాలు

### మండల స్థాయిలో చెకుముకి సైన్స్ సంబరాలు 2025.

చిట్యాల : అక్షర కలం,

జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలో చెకుముకి సైన్స్ సంబురాలు 2025 సందర్భంగా శుక్రవారం మండల స్థాయిలో హైస్కూల్ విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ జడ్పీహెచ్ఎస్ చిట్యాలలో నిర్వహించారు. మండలంలో 10 ప్రభుత్వ పాఠశాలల, 6 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో మండల స్థాయి విజేతలుగా ప్రభుత్వ పాఠశాలల విభాగం నుండి ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్ నేరడ, ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్




గుంద్రా%శీ%పల్లి, తృతీయ బహుమతి జెడ్పిహెచ్ఏ చిన్నకాపర్తి పొందారు. ప్రైవేట్ పాఠశాలల విభాగము నుండిప్రథమ బహుమతి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ , ద్వితీయ బహుమతి ఠాగూర్ హై స్కూల్, తృతీయ బహుమతి లయోలా టెక్నో స్కూల్ పొందారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్ మండలస్థాయిలో విజేతలకు మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, స్వావలంబన కోసం సైన్స్ అనే ఆశయాలతో జన విజ్ఞాన వేదిక ఏర్పడి మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులలో పెంపొందిస్తూ బాలబాలికల విద్యా, విజ్ఞానం, వికాసం కోసం పాఠశాల స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు చెకుముకి సైన్స్ సంబరాలు అనే పేరుతో ఒక పెద్ద సైన్స్ పండుగగా నిర్వహించటం అభినందనీయమని, విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి పరిశోధనాత్మక దృష్టితో ప్రతి విషయాన్ని పరిశీలించి శాస్త్రీయ ఆలోచనతో ప్రయోగాత్మకంగా కొత్త పరిశోధనలు చేయాలని దానితోనే దేశ ప్రగతి సాధ్యమైతుందని, శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధించాలంటే సైన్స్ విజ్ఞానం ద్వారానే సాధ్యమవుతుందని, విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి సైన్సులో ప్రావీణ్యతను పెంచటానికి సృజనాత్మక శక్తినివెలికితీయటానికి శాస్త్రీయ ఆలోచనలు పరిశీలనాస్తక్తిని రేకేత్తించడానికి సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి తోడ్పడే విధంగా రూపొందించిన సైన్స్ సంబరాలు జరగడం శుభపరిణామమని అన్నారు. చిట్యాల మండల జన విజ్ఞాన వేదిక కోఆర్డినేటర్ కుకుడాల గోవర్ధన్ మాట్లాడుతూ చిట్యాల మండల స్థాయిలో నిర్వహించిన పరీక్షలో ప్రభుత్వ పాఠశాల విభాగము నుండి జడ్.పి.హెచ్.ఎస్ నేరడ టీం, ప్రైవేట్ పాఠశాలల విభాగము నుండి కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్ టీం ప్రథమ బహుమతి పొంది జిల్లా స్థాయికి ఎంపికైందని, జిల్లాస్థాయిలో నవంబర్ 28న పరీక్ష ఉంటుందని జిల్లా స్థాయిలో ఎంపికైన టీం డిసెంబర్ 2025 రాష్ట్రస్థాయి సంబరాలలో పాల్గొంటుందని విద్యార్థులకు శాస్త్రవేత్తల తో ముఖాముఖి సైన్స్ ప్రయోగాలు సైన్స్ అద్భుత ప్రదర్శనలు సైన్స్ పుస్తక ప్రదర్శన సైన్స్ జాతర మొదలగు కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ కన్వీనర్ రంగా రామలింగయ్య, ఉరుమడ్ల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భోదనం వెంకట్ రెడ్డి, జి.అలెగ్జాండర్ రెడ్డి, ఎన్.వెంకట్ రెడ్డి, ఏశమల్ల నాగయ్య, గోవర్ధన్, పి చంద్రయ్య, శంకరయ్య, బి. లింగయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 21.)

మరికల్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ మరికల్ శాఖ ఆధ్వర్యంలో ఝాన్సీ రాణి లక్ష్మీబాయి 197వ జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రైవేట్ పాఠశాల శ్రీ భారతి హై స్కూల్లో హాస్టల్ విద్యార్థులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మోహన్ మాట్లాడుతూ 1857 స్వతంత్ర సమరంలో ఆమె పోషించిన పాత్ర బ్రిటిష్ అణచివేతకు ఎదురెడ్డి ప్రాణాలర్పించిన త్యాగం నేటి యువతకు శాశ్వత స్ఫూర్తి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సురీటీ.బన్నీ మాట్లాడుతూ దేశంలో ఉన్నటువంటి



మహిళలందరూ కూడా దేశ చరిత్ర గురించి దేశభక్తి గురించి తెలుసుకోవాలి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,వసంత్,రాకేష్,ప్రశాంత్, చినరాయుడు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికై కదిలిన కలెక్టర్

### ఎమ్మెల్యే, అధికార యంత్రాంగంతో కలిసి ఉదయం 8 గంటలకే నెల్లికల్ చెంచు వాని తండా సందర్శన

### జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన చెంచులు

### సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి



అక్షరకలం ప్రాతినిధి, నల్గొండ

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సీరియస్ గా ప్రజల వద్దనుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. ఇంతలో నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం, నెల్లికల్ చెంచు వాని తండా కు చెందిన ఆదెమ్మ ఒక పిటీషన్ ను జిల్లా కలెక్టర్



కు సమర్పించింది. అందులో ప్రధానంగా తమ తండాలో ఆధార్ కార్డులు, వివిధ ధ్రువపత్రాలు లేనందున తమ తాండవాసులందరూ ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నామని, మారుమూల గిరిజన ప్రాంతంలో ఉండే తమకు ప్రభుత్వ లబ్ధి అందటం లేదని ఉంది. ఈ విషయాన్ని సావధానంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఒక చెంచు మహిళ సుదూర ప్రాంతం నుండి నల్గొండకు వచ్చి సమస్యలను చెప్పడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నేరుగా నెల్లికల్ చెంచు వాని తండాకే వెళ్లి చెంచు తండావాసుల సమస్యలు పరిష్కరించాలని నిర్ణయించారు.వెంటనే నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డితో మాట్లాడి చెంచులు సమస్యల పరిష్కారానికి నెల్లికల్ చెంచు వాని తాండకి వెల్దామని, అందుకు సమయం కేటాయించాలని కోరారు. అందుకు ఎం ఎల్ ఏ జయవీర్ రెడ్డి అంగీకరించడంతో శుక్రవారం ఉదయం 8 గంటలకే జిల్లా కలెక్టర్ , జిల్లా అధికారులతో సహా శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డితో కలిసి నెల్లికల్ చెంచుతాండకి చేరుకున్నారు. ఉదయమే తమ తండా కు వచ్చిన జిల్లా కలెక్టర్, ఎంఎల్ఏ లను చూసి చెంచు ప్రజలు సంతోషం తో స్వాగతం పాలికారు. చెంచు వాని తాండ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సావధానంగా విన్నారు.అంతేకాక సమస్యల పరిష్కారానికి సైతం మార్గాలు సూచించారు. తమ తండాలో కొంత మందికి ఆధార్ కార్డులు లేవని, ఆధార్ కార్డులు ఉన్నవారికి అప్డేషన్ లేనందున తాము ఎలాంటి పథకాలకి అర్హులం కాకుండా పోయామని, తాగునీటి బోరు మరమ్మతు చేయించాలని, పిల్లలు ఎక్కువగా ఉన్న వారికి ప్రభుత్వం ఇస్తున్న 6 కేజీల బియ్యం సరిపోవడం లేదని, అంత్యోదయ అన్న యోజన కింద 32 కిలోల బియ్యం ఇవ్వాలని, కొంతమందికి రేషన్ కార్డులు లేవని, పెండింగ్లో ఉన్నాయని, కొందరికి ఉపాధి హామీ జాబ్ కార్డులు లేవని, తమ చెంచుల నుండే ఆశ, అంగన్వాడి, ఏఎన్ఎం లాంటి వారిని నియమించాలని, ఎలాంటి నెట్ వర్క్ లేనందున అత్యవసర సమయాలలో సమాచారం చేరవేయడం కష్టంగా ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో వారి శాఖల ద్వారా అమలు చేసే పథకాల గురించి ముందుగా చెంచులకు వివరించే ఏర్పాటు చేశారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, పంచాయతీరాజ్, అటవీ శాఖల ద్వారా చెంచుల కోసం అమలు చేసే పథకాలను కులంకషంగా చెంచులకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సరైన ధ్రువపత్రాలు లేకుంటే ముఖ్యంగా ఆధార్, అప్డేషన్, కులము, పుట్టిన తేదీ ధ్రువపత్రాల వంటివి లేని కారణంగా నెల్లికల్ చెంచు వాని తాండ చెంచులు ప్రభుత్వ పథకాలను అందుకోలేకపోతున్నారని తాండకు చెందిన ఆదెమ్మ ప్రజావాణిలో తన దృష్టికి తీసుకొచ్చిందని, సమస్యల పరిష్కారానికి చెంచులు నల్గొండకు వచ్చి ఇబ్బందులు ఎదుర్కోకూడదన్న ఉద్దేశంతో జిల్లా అధికారులందరిని తీసుకొని తానే శాసన సభ్యులతో సహా చెంచు తాండకు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని దృవపత్రాలు ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని, అందులో ఆధార్ ముఖ్యమని, ప్రతి పథకానికి ఆధార్ అనుసంధానం అవసరం ఉంటుందని, ముఖ్యంగా పెన్షన్లు పొందేవారు మూడు నెలలకు మించి పెన్షన్ తీసుకోకుండా ఉండకూడదని, అలాగే భూమి సాగు చేసుకుంటున్న వారు భూమిని వదిలేసి వెళ్లకుండా నిరంతరం సాగు చేసుకుంటూ ఉండాలని, అలాగే కొత్తగా అటవీ భూముల సాగు చేయొద్దని, ప్రభుత్వం అన్ని రకాల పథకాలను అమలు చేస్తుందని, చెంచులు ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను సద్విని చేసుకోవాలని, చెంచుతాండలో ఉన్న ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామని, ఉపాధి హామీ కింద జాబ్ కార్డులు ఇవ్వడంతో పాటు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పెన్షన్లు లేనివారు పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని, ఆడ శిశువుల విక్రయాలు, బాల్య వివాహాల వంటి దూరాచారాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్య సేవలకు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళవద్దని, ప్రభుత్వాసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని, రోగం ముదిరాక ప్రభుత్వ ఆసుపత్రులకు రాకుండా ముందే రావాలని, తిరుమలగిరి సాగర్ లోనే డాక్టర్,గ్రామంలోనే ఆశ, అంగన్ వాడి ఉంటారని వారి సేవలను ఉపయోగించుకోవాలని చెప్పారు. తాండవాసుల కోరినట్లుగా తక్షణమే కమ్యూనికేషన్ కోసం ఎయిర్టెల్, లేదా బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సేవలను ఏర్పాటు చేస్తామని, తండాలో గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి కేంద్ర ం ఇతర ప్రభుత్వ సంస్థలకు సంబంధించి భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, తాండవాసులందరికీ శాశ్వత ఆధార్ కార్డులు ఇవ్వడమే కాకుండా, ఇదివరకే ఉన్న కార్డులలో తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు. నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ చెంచు తండా ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు అధికారులు చెంచు తాండకే రావడం సంతోషమని, చెంచులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరారు. తాగునీటి బోర్ మోటర్ మరమ్మతు చేయించాలని, అలాగే ఇతర సమస్యలన్నింటిని



పరిష్కరించడంపై దృష్టి సారించాలన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ నెల్లికల్ చెంచు తండా ప్రజల సమస్యలను తీర్చేందుకు ప్రత్యేకించి ఆధార్, మీ సేవ అప్డేషన్స్, ఆధార్ కార్డు లేని వారికి ఆధార్ ఇవ్వడం వంటి సమస్యల పరిష్కారానికి అధికారులందరితో తాండకు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా తండాలో 72 మంది ఆధార్ అప్డేషన్ చేయగా 21 మందికి కొత్త ఆధార్ కార్డులను ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు ఆధార్, మీసేవ, ఇతర సేవలకు సంబంధించిన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు, మండలాధికారులు, ప్రజా ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లిపాకల చెరువులో చేపపిల్లల విడుదల చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్.

ప్రపంచ మత్స్య కారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండమల్లెపల్లి మండలం పెండ్లిపాకల గ్రామంలో నేడు మత్స్య శాఖ నల్లగొండ వారి ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

అక్షరకలం,కొండమల్లేపల్లి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ గంగా పూజ నిర్వహించి, అనంతరం చెరువులో చేపపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మత్స్య కారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెండ్లిపాకల చెరువులో మొత్తం 9 లక్షల చేపపిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. మత్స్య కారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, చేపల సంపదను పెంపొందించి వారి ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా పలు పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువులలో ఒక కోటి 30 లక్షల చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పెండ్లిపాకల చెరువు రొయ్యల పెంపకానికి అనువైనది కావడంతో ఈ ఏడాది రొయ్య పిల్లలను కూడా విడదల చేస్తున్నట్లు తెలిపారు. మత్స్య కారులకు అవసరమైన వలలు, పడవలు, వాహనాలను ప్రభుత్వం తరపున అందజేసి వారి జీవనోపాధిని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాంతీయ మత్స్య కారులకు సౌకర్యంగా చాపల మార్కెట్ నిర్మాణం అతి త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. చేప పిల్లల పెంపకం ద్వారా ఈ ప్రాంత మత్స్య కారుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.అదేవిధంగా రాబోయే మూడు సంవత్సరాల్లో ఎస్ ఎల్ బి సి పనులను పూర్తిచేస్తామని తెలిపారు. 650 కోట్ల రూపాయల వ్యయంతో పెండ్లిపాకల ప్రాజెక్టును పునరుద్ధరించి ఈ ప్రాంతంలో సాగునీరు, తాగునీరు లభ్యతను పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు.ఈ ప్రాజెక్టు కారణంగా భూములు కోల్పోయే రైతులకు పరిహారం త్వరితగతిన చెల్లిస్తామని పేర్కొన్నారు. నిరాశ్రీతులకు అర్ మరియు ఆర్ ప్యాకేజీ కింద పునరావాసం కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడి రాజారాం, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, టీపీసీసీ సభ్యులు డా. వేణుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, నాయకులు యుగంధర్ రెడ్డి, మేకల శ్రీనివాసులు, యాదగిరి, కాసర్ల వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ శక్రు నాయక్, జిల్లా సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



# ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో చింతకాని మండలంలో రైల్వే గేట్ నుంచి సీతంపేట ఎన్నెస్పీ మేజర్ కాల్వ వరకు సీసీ రోడ్డు పూర్తి

## రైల్వే జీఎంకు ఎంపీ చేసిన విజ్ఞప్తితో నిర్మించిన రైల్వే శాఖ

## పంటచేలకు వెళ్లే దారి కష్టాన్ని తీర్చారంటూ.. పార్లమెంట్ సభ్యులు రామసహాయంకు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక రైతులు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో చింతకాని మండలంలో రైల్వే గేట్ ( ఎల్ సీ నంబర్ 112) నుంచి సీతంపేట ఎన్నెస్పీ మేజర్ కాల్వ వరకు.. 900 మీటర్ల మేరకు సీసీ రోడ్డును రైల్వే శాఖ పూర్తి చేసింది. నాగులవంచ, పాతర్లపాడు గ్రామాల రైతులు కాజీపేట– విజయవాడ మూడో రైల్వే లైన్ కోసం తమ వ్యవసాయ భూములు ఇచ్చారని, ఈ లైన్ తర్వాత వారి పంట పొలాలకు వెళ్లేందుకు సరైన దారి లేక ఇబ్బంది పడుతున్నారని ఎంపీ గతంలో రైల్వే జీఎం దృష్టికి తీసుకెళ్లారు. సిసి రోడ్డు నిర్మించాల్సిందిగా సూచించారు. దీంతో స్పందించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ రైల్వే శాఖ నిధులతో మూసేసిన రైల్వే గేట్ నుంచి సీతంపేట ఎన్ఎస్పి మేజర్ కాల్వ వరకు సీసీ రోడ్డు పూర్తి చేయించారు. ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ చూపి.. రోడ్డు సౌకర్యం కల్పించడం పట్ల స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడపా వెంకట రామ నరసయ్య, రైతులు, స్థానికులు నెల్లూరి రమేష్, వంకాయలపాటి వెంకటరమణ, ఎల్లంపల్లి నాగేశ్వరరావు, అమరబోయిన బసవయ్య, కొల్లా సైదులు, తోట వెంకటరావు, మోరంపూడి బాబు, వేటుకూరి నాగేశ్వ రరావు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ.. ఎంపీ రఘురాం రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటుకు చర్యలు....

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## ఫుట్ పాత్ పై ప్లాంటేషన్, స్ట్రీట్ లైటింగ్, టైల్స్, సైకిల్ ట్రాక్ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక రూపొందించాలి

## రాంగ్ రూట్ డ్రైవింగ్ అరికట్టేందుకు పటిష్ట చర్యలు

## నగరంలోని ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యలపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

నగరంలోని ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ లోని, తన ఛాంబర్ లో జిల్లా



కలెక్టర్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ల ఏర్పాటు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల గురించి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరంలో వైరా రోడ్డు, బైపాస్, ఇల్లందు రోడ్డు వంటి 8 ప్రధాన రోడ్లకు సంబంధించి ఫుట్ పాత్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఫుట్ పాత్ పై ఏర్పాటు చేయాల్సిన ప్లాంటేషన్, స్ట్రీట్ లైటింగ్, టైల్స్, సైకిల్ ట్రాక్ ఏర్పాటు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. నగరంలో అవసరమైన చోట ఫుట్ పాత్ వద్ద బస్ బే సైతం ఉండేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. దేశంలోని ఇతర నగరాలలో ఉన్న డిజైన్లను పరిశీలించి, ఖమ్మం నగర అవసరాలను దృష్టిలో పెట్టుకుని మంచి డిజైన్ తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సెంట్రల్ డివైడర్ తో పాటు ఫుట్ పాత్ వే అధికంగా ఉండేలా చూడాలని అన్నారు. దాంతో పాటు పోల్స్, లైటింగ్ ప్రత్యేకంగా ఉండాలని అన్నారు. నగరంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ అరికట్టడానికి ఏఐ సాంకేతికత సహాయంతో దీనిని గుర్తించేలా ఏర్పాట్లు చేసి, రోడ్ల ప్రమాదాల నియంత్రణకు నగరంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మం నగరంలో పలు చోట్ల గుంతలను పూడ్చి రోడ్లను మరమ్మత్తు చేశామని, ప్రస్తుతం లేన్ మార్కింగ్ పనులు కూడా జరుగుతున్నాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు వాహనదారులు పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ డిఇ ధరణి కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

## బ్లాక్ స్పాట్ ను సందర్శించి పరిశీలించిన జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్

అక్షరకలం నల్గొండ టౌన్

ప్రమాదాల నివారణ, రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ అన్ని శాఖల సమన్వయంతో ఎప్పటికప్పుడు ప్రమాదాల నివారణ చర్యలకై పనిచేస్తుందని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లాలో నార్కట్పల్లి అద్దంకి నామ్ రోడ్డు రాష్ట్ర రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలు ఆర్ అండ్ బి శాఖ, ఎక్సైజ్, ఆర్టీవో, హైవే ఇంజనీర్ అధికారులు వీరితో పాటు గ్రామ రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యుల సమన్వయంతో కలిసి మిర్యాలగూడ టూ టౌన్



పరిధిలోని నందిపాడు ఎక్స్ రోడ్డు, వన్ టౌన్ పరిధిలోని ఈదులగూడ ఎక్స్ రోడ్డు, మిర్యాలగూడ రూరల్ పరిధిలోని గూడూరు ఎక్స్ రోడ్డు, దామచర్ల వద్ద బ్లాక్ స్పాట్ ను జిల్లా ఎస్పీ సందర్శించి ప్రమాదాలు జరగడానికి గల కారణాలు, ప్రమాదాల నివారణ చర్యలు, తదితర అంశాలపై అధికారులతో చర్చించి దిశా నిర్దేశం చేశారు. నందిపాడు, ఈదులగూడ ఎక్స్ రోడ్డుల వద్ద స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్, రంబుల్ స్టిక్స్ వేగ నియంత్రణ సూచికలు రాంగ్ రూట్ లో వాహనాలు రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. గూడూరు ఎక్స్ రోడ్డు వద్ద అదిక ప్రమాదాలు జరుగుతున్నందున ప్రస్తుతం ఉన్న మీడియన్ ఓపెనింగ్ మూసివేసి మిర్యాలగూడ,వాడపల్లి వెళ్లే రోడ్డు మార్గాన్ని ఓపెన్ చేయాలనీ అలాగే పాదాచారులకు అటు ఇటు వెళ్లే క్రమంలో ప్రమాదాలు జరగకుండా మెటల్ బీమ్ క్రాస్ బ్యారియర్ ని అమర్చాలని తెలిపారు. దామరచర్ల వద్ద సిమెంట్ ఫ్యాక్టరీలు అధికంగా ఉండడం వల్ల ప్రజలు,కార్మికులు వాహనదారులు రోడ్డు దాటే క్రమంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున మధ్యలో మెటల్ బీమ్ క్రాస్ బ్యారియర్ ఏర్పాటు చేయాలని, లైటింగ్,రాంగ్ రూట్ లో వాహనాలు రాకుండా రంబుల్ స్టిక్స్ వేగ నియంత్రణ సూచికలు అధికారులకు సూచనలు ఇచ్చారు.అలాగే అన్ని జంక్షన్ ల వద్ద హై మాక్స్ లైట్స్,సెంట్రల్ లైటింగ్,బ్లింకర్స్,జీబ్రా క్రాసింగ్ లైన్స్ , రంబుల్ స్టిక్స్,మొదలగు వేగ నియంత్రణ సూచికలు వెంటనే పెట్టే విధంగా అధికారులకు ఆదేశించారు. ఆయా గ్రామాల సంబందించి రోడ్డు సేఫ్టీ కమిటీ వారితో మాట్లాడి ప్రమాదాల కారణాలు తెలుసుకోనైనది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్ లు గతంలో 58 ఉండగా ప్రస్తుతం 41 కి తగ్గించడం జరిగిందని, రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాత్రి సమయంలో రహదారిపై వాహనాలు నిలిపి ఉండడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ రోడ్డుపై ఎలాంటి వాహనాలు నిలవకుండా చర్యలు తీసుకుంటున్నమని అన్నారు. రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా హైవే వెంట ఉన్న గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పించి రోడ్డు భద్రత పట్ల చైతన్య పరుస్తున్నామని అన్నారు. ప్రమాదాల బ ఈ కార్యక్రమంలో ఎస్పీ గారి వెంట మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర రాజు,సి.ఐలు పి.యన్.డి ప్రసాద్, నాగభూషణ్, యస్.ఐలు రాంబాబు, శ్రీనివాస్,లక్ష్మయ్య,శ్రీకాంత్ రెడ్డి, డి.టి.ఆర్ పి రిటైర్ సీఐ అంజయ్య, తదితర రోడ్డు సేఫ్టీ ఇంజనీర్లు ఉన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం బలమైన సమరశీల పోరాటాలు చేద్దాం

## పి.డి.ఎస్.యు, ఖమ్మం జిల్లా మహాసభ విజయవంతం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు, ఖమ్మం జిల్లా 23వ మహాసభ సందర్భంగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుండి జెడ్పీ సెంటర్ వరకు వందలాదిమంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపికైన ప్రతినిధులతో ఖమ్మం జిల్లా మహాసభ ఎస్ ఆర్ అండ్ బిజీఎన్ఆర్, అన్నారు డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యవక్తులుగా ఆహ్వాన సంఘం గౌరవ



అధ్యక్షులు ఐవి రమణారావు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు తాళ్లూరి వేణు, ప్రముఖ రచయిత ఎన్.తిరుమల్ లు మాట్లాడుతూ పిడిఎస్యు కి సుదీర్ఘమైన పోరాట వారసత్వం విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్యు కి ఉందన్నారు. జార్జి రెడ్డి జంపాల చంద్రశేఖర ప్రసాద్ శ్రీపాద శ్రీహరి కోలాశంకర్ రంగవల్లి లాంటి విద్యార్థి రత్నాలు త్యాగాలతో, గొప్ప ఆశయాలతో పిడి ఎస్ యు, ఏర్పాటయింది అన్నారు.



మతోన్మాద, ప్రతిఘాతక శక్తులు పిడిఎస్యు నీ ఆదిలోనే అంతం అందించాలనుకున్నా అంతకంత రెట్టింపు అయ్యి నేడు విద్యార్థుల గొంతుకగా నిలుస్తుంది అన్నారు. పేద విద్యార్థుల పక్షాన విద్యా ఉద్యోగ అవకాశాలు దక్కాలని అనేక పోరాటాలు నిర్వహించింది అన్నారు. నేటికీ విద్య పేదవారికి అందకుండా పోతుందని ప్రభుత్వ విధానాల వల్ల విద్యా కార్పొరేటీకరణ అంతకంత పెరిగిపోయి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారన్నారు. పాలకులు మారుతున్న వారి విధానాలు మారకపోవడం వల్ల పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 ను తీసుకొని వచ్చి పేద విద్యార్థులకు ఉన్నత విద్యలు దూరం చేస్తుందన్నారు. యూజీసీ నిబంధనలను మార్చి ప్రభుత్వ యూనివర్సిటీలను నాశనం చేస్తుందన్నారు. 12 ఏండ్లుగా అధికారాన్ని చలాయిస్తున్న బిజెపి ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్షిప్స్ ఫెలోషిప్స్ ను పెంచకపోగా వాటిలో కోతలను విధిస్తుందన్నారు. దేశభక్తి, జాతీయత మాటున పచ్చి అవకాశవాద కార్పొరేట్ విధానాలను అవలంబిస్తున్నారు. బిజెపి విధానాలను ప్రశ్నిస్తున్న వారిని జైలలో నిర్బంధిస్తుందన్నారు. లేకుంటే భౌతికంగా హత మారుస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న అనేక హక్కులను, చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చి రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు బలమైన సమస్యల పోరాటాలకు సిద్ధం కావలసిన అవసరం ఉందన్నారు. పి డి ఎస్ యు జాతీయ నాయకులు.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు లు మాట్లాడుతూ 50 ఏళ్లుగా విద్యార్థి ఉద్యమాలకు గొంతుకుగ పిడిఎస్యు పోరాటం చేస్తుందన్నారు. కేవలం విద్యారంగా సమస్యల పరిష్కారానికి మాత్రమే పరిమితం కాకుండా అనేక సామాజిక ఉద్యమాల్లో రైతాంగ,మహిళ, కార్మిక, హక్కుల ఉద్యమాల్లో పి డి ఎస్ యు, పాల్గొంటుందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విదేశీ యూనివర్సిటీలకు అనుమతులు ఇచ్చి దేశంలో ఉన్న ప్రతిష్టాత్మక ప్రభుత్వ యూనివర్సిటీలను పట్టించుకోవడం లేదన్నారు. విద్యకు నిధులు పెంచకపోవడం వల్ల ప్రభుత్వ విద్యాసంస్థలు మూసివేతకు గురవుతున్నాయన్నారు. దేశవ్యాప్తంగా లక్షకు పైగా ప్రభుత్వ పాఠశాలలు మూసివేతకు గురి కావడం దీనికి నిదర్శనం అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండు సంవత్సరాలు తన అధికారాన్ని చలాయించిన నేటికీ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ప్రజా పాలన ఉత్సవాలను వేలకోట్ల రూపాయలతో నిర్వహించడం ప్రజా ధనం దుర్వినియోగమే అన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వానికి చేతులు రావడం లేదు కానీ ఉత్సవాలను వేల కోట్ల రూపాయలతో నిర్వహించడం చేటన్నారు. ఖమ్మం జిల్లాకు యూనివర్సిటీని కేటాయించాలని, జేఎన్టీయూ కాలేజ్ నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులందరికీ ఉచితంగా బస్సు పాసులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు కావాల్సినన్ని నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నేడు జరుగుతున్న పి డి ఎస్ యు, ఖమ్మం జిల్లా మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యా రంగ వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటామని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ మస్తాన్, పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, పౌర హక్కుల సంఘం నాయకులు విప్లవ కుమార్, దేవి శెట్టి విజయ్ పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉమాశంకర్ గొర్రెపాటి రమేష పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పి లక్ష్మి, పిడిఎస్యు నాయకులు భాను అజయ్ వెంకటేష్ గాంధీ రాము విశ్వంత్ రాకేష్ ఈశ్వరి పింకీ భాగ్య సౌజన్య వేణు సంజయ్ చందు మణికంఠ చందు. పాల్గొన్నారు

# ఈ నెల 22న రవీంద్రభారతి లో మహాకవి , రచయిత డా: అందెశ్రీ సంతాప సభ:

## సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్:

హైదరాబాద్: నవంబర్ 21, ( అక్షర కలం న్యూస్):

ఈ నెల 22న హైదరాబాద్ రవీంద్రభారతి లో మహాకవి, తెలంగాణ రాష్ట్ర గీతం “జయ జయహే తెలంగాణ” రచయిత డా%××% అందెశ్రీ గారి సంతాప సభ మధ్యాహ్నం 2.00 గంటల నుండి రవీంద్రభారతి, హైదరాబాద్ నందు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎ. రేవంత్ రెడ్డి గారు , పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదరం రాజనర్సింహ, బీసీ సంక్షేమ %ఊ% రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్, ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, తెలంగాణ సాంస్కృతిక సారథి అధ్యక్షులు డా. వెన్నెల గద్దర్, హాజరై అందెశ్రీ కి నివాళులు అర్పిస్తారు. ఈ సభలో రాష్ట్రంలోని కవులు, రచయితలు, కళాకారులు, మేధావులు పాల్గొని ఒక మహా కవికి నివాళులు అర్పించాలని ఆయన కోరారు.

# అక్షరాల తోవ ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

సామాజిక చైతన్యం, బాధ్యతాభావం, ప్రస్తుత సమాజంపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ‘అక్షరాల తోవ’ సాహిత్య సంస్థ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వక్తృత్వ పోటీలు ఖమ్మం ఆక్స్ఫర్డ్ విద్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ‘విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం’ అనే అంశంపై 8, 9, 10వ తరగతి విద్యార్థులు







ఉత్సాహంగా పాల్గొని సోషల్ మీడియా సద్వినియోగం, దుష్ప్రభావాలపై చక్కగా విశ్లేషించారు. ఈ పోటీలో విజేతలుగా పదో తరగతి విద్యార్థులు బి.దివ్య, షేక్ ఉజ్వానా, నిషిత, తొమ్మిదో తరగతి విద్యార్థులు ఎస్.నిస్విత, ఎన్.షర్మిలా ఠాగూర్ నిలిచారు. విజేతలకు పాఠశాల కరెస్పాండెంట్ జాఫర్ మతీన్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. జనవరి 2026లో జరిగే అక్షరాల తోవ 8వ వార్షికోత్సవ సభలో ఈ విజేతలను సన్మానించనున్నట్లు నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యా యులు ఎస్డీ. హబీబ్, బి. ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ముదిరాజ్ లకు ఇచ్చిన అభయహస్తం హామీలు వెంటనే అమలు పరచాలి : ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్

అక్షర కలం :

నాగార్జున సాగర్ నియోజకవర్గ కేంద్రం హలియా లో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో అభయహస్తం పేరు మీద ఇచ్చిన హామీలైన జీవోనెంబర్ 15 నెం.2009 ను పునరుద్ధరించి తక్షణమే బీసీ.డి నుంచి బీసీ. ఎ లోకి మార్చాలని, ముదిరాజ్ కార్పొరేషన్ కి 1000 కోట్ల రూపాయలను కేటాయించాలి అని అన్నారు. మత్స్య కోపరేటివ్ ఫెడరేషన్ కి వెంటనే ఎలక్షన్లు జరిపించాలని,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎలక్షన్లలో అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధనలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి వైస్ చైర్మన్ డా. బండ ప్రకాష్ ముదిరాజ్ నాయకత్వంలో హక్కుల సాధనకై ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత 11 సంవత్సరాలుగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావం తర్వాత మత్స్యకారులు మరియు ముదిరాజుల సంక్షేమ%శీ% కోసం అనేకమైన సంస్కరణలు సంక్షేమ పథకాలు ఉపాధి కల్పన విద్య ఉద్యోగాల సాధన దిశగా గత ప్రభుత్వంలో ఒప్పించి సంక్షేమ పథకాల అమలు అయ్యే విధంగా పోరాటం చేసిందని ఈ సందర్భంగా కార్యక్రమాలని రూపకల్పన చేసిన మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ కృషి పట్టుదల మరవలేదని ఆయన నాయకత్వంలో ఇంకెన్నో జాతి అభివృద్ధి కోసం మనమంతా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమం లో నియోజకవర్గ అధ్యక్షులు నాశ బోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్ హలియా పట్టణ అధ్యక్షులు పుట్ట దుర్గారావు ముదిరాజ్ అనుముల మండల అధ్యక్షులు ఎలకాని వెంకటేశ్వర్లు ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకులు తూటిపల్లి లక్ష్మణా ముదిరాజ్ తుటిపల్లి ఏడుకొండలు ముదిరాజ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు దుగ్యాల రాముల ముదిరాజ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి శ్రీను ముదిరాజ్ నాయకులు పెరుమల భద్రయ్య ముదిరాజ్ దేవన బోయిన రాజేష్ ముదిరాజ్ పుట్ట శీను ముదిరాజ్ తుటి పెల్లి సైదులు ముదిరాజ్ సాయి ముదిరాజ్ వంశీ ముదిరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు పిట్టల నరసింహ ముదిరాజ్ పెద్దగూడెం సొసైటీ చైర్మన్ మర్రి బాలయ్య ముదిరాజ్ పెద్దగూడెం మాజీ సర్పంచ్ సలహాదారు దయ్యాల పవన్ ముదిరాజ్ వాకిటి రామకృష్ణ ముదిరాజ్ నాశనబోయిన శీను ముదిరాజ్ మర్రి చెన్నయ్య ముదిరాజ్ శివ ముదిరాజ్ దుర్గయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# జనంపల్లి గురుకుల హాస్టల్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్




నకిరేకల్ నియోజకవర్గం: అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని జనంపల్లి తెలంగాణ గురుకుల పాఠశాల నందు శుక్రవారం మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ నాగమణి , లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ ఆధ్వర్యం లో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేశారు. విద్యార్థులకి, కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారికి మధ్యాహ్న భోజన సదుపాయం ను వంటలను పరిశీలించారు. వసతి గృహం నందు విద్యార్దులు ఉపయోగించే వాష్ రూమ్, టాయిలెట్స్, క్లీనింగ్, వంట గదులు, అన్ని పరిశీలించి, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఉన్న లీగల్ సర్వీసెస్ టీమ్ దృష్టికి తీసుకురావాలి సూచించారు. విద్యార్థులకి ఏర్ బి ఎస్ కే ద్వారా నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను, విధానం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యులు కానుగంటి శ్రీశైలం, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మరియు పిండిప్రోల్ వరకు బీటీ రోడ్లు నిర్మించాలి

అక్షర కలం/ తిరుమలాయపాలెం:

తిరుమలాయపాలెం మండల కేంద్రం హాస్పిటల్ దగ్గర నుంచి పిండిపూలు గ్రామం వరకు రైతులు ప్రజలు సౌకర్యార్థం మంజూరైన బీటీ రోడ్లు వెంటనే పూర్తి చేయాలి కానీ హాస్పిటల్ వద్ద నుంచి కిట్టు హోటల్ వారికి కాలువ పక్కనే మెయిన్ రోడ్డుకు ఆ యొక్క రోడ్లు తిప్పడం వల్ల ప్రజలకి ఉపయోగ లేదని రైతుల సౌకర్యం కానీ ప్రజలకు కానీ తిరుమలాయపాలెం టు పిండిపూలు వరకు రోడ్డు నిర్మిస్తే బాగుంటుందని అట్లా కాకుండా రోడ్డు ఇటువైపు తిప్పడం కరెక్ట్ కాదని ఇప్పటికైనా అధికారులు పరిశీలించి లింకు దారిని నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్ చేశారు అట్లాగే ఒక రోడ్డు పనులు రోడ్డు స్టార్టింగ్ నుంచి వెల్డింగ్ వరకు



ఒకే వెడల్పుగా ఉండే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు మంత్రివర్యులు పరిశీలించి పిండిపోలు వరకు బీటి రోడ్ వేసే విధంగా చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు యొక్క కార్యక్రమంలో కొమ్ము నాగేశ్వరరావు దాసరి మహేందర్ రాంబాబు మండల్ లింగయ్య నరసింహారావు రాము వెంకటేష్ పాల్గొన్నారు

# వ్యర్థాల ద్వారా ఆదాయం చేకూర్చేలా మున్సిపల్ అధికారులు ప్రణాళికలు రూపొందించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట అక్షర కలం

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం జిల్లా లోని మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్స్ పెక్టర్లతో వ్యర్థాల నిర్వహణపై ఆయన వీడియో కాన్ఫి రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాల్టీలలో సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డ్ లలో గానీ, వ్యర్థాలను వేరు చేసే కేంద్రాలలో గాని ఘన వ్యర్థ పదార్థాలలోని తడి, పొడి, ప్లాస్టిక్, రీ సైక్లింగ్ చేసే వాటిని వేరు చేసి మట్టిలో సహజంగా విచ్చిన్న మయ్యే పదార్థాల ద్వారా ఎరువులు తయారు చేసి ఆదాయం చేకూర్చుకోవాలని అలాగే అన్ని మున్సిపాలిటీలలో వ్యర్థాలను వేరు చేసే కేంద్రాలు కార్యకలాపాలు నిర్వహించేలా చూడాలని సూచించారు. పర్యావ రణానికి హాని కల్గించే విష పదార్థాలు , పారిశ్రామిక వ్యర్థాలు లాంటి కాలుష్య నీరు చెరువులలో, కాలువలలో కలవకుండా సరైనా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫి రెన్స్ కు మున్సిపల్ కమిషనర్లు హన్మంత రెడ్డి, రమాదేవి, శ్రీనివాస రెడ్డి, మున్వర్ అలీ,ఇంజనీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్స్ పెక్టర్లు, తదితరులు హాజరైనారు.




# వయోవృద్ధుల సంక్షేమ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 21:



వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో వయోవృద్ధులకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తు న్నాయని, పరిష్కరించడం జరుగుతు ందని తెలిపారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టంపై వృద్ధులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదుదారులకు రక్షణ కల్పించడానికి ఎవరూ లేని పక్షంలో ఓల్డ్ ఏజ్ హోమ్స్, స్వచ్ఛంధ సంస్థల సహాయంతో సంరక్షించడం జరుగుతుందని, ట్రిబ్యునల్ లో దరఖాస్తు చేసుకున్న వారికి సహాయం అందించడం జరుగుతుందని, వయోవృద్ధుల దరఖాస్తులను పోలీసు, రెవెన్యూ సిబ్బంది సానుకూల దృష్టితో చూడవలసిన అవసరం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం సంబంధించిన విధివిధానాలు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వయోవృద్ధులు వెబ్సైట్ ద్వారా వారి సంరక్షణకు సంబంధించిన దరఖాస్తు, ట్రిబ్యునల్ కు అప్పీలు, ఎవిక్షన్ ఆర్డర్, అప్పిలేట్ అథారిటీకి దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ వెబ్సైట్ ద్వారా సీనియర్ సిటిజన్స్ యాక్ట్ చట్టాన్ని డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. వయావృద్ధులు శారీరకంగా, మానసికంగా కలిగే ఇబ్బందులను ఫిర్యాదు చేయవచ్చని, రెవెన్యూ, పోలీస్, సంక్షేమ శాఖల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వయోవృద్ధుల సంరక్షణ కొరకు అనేక చర్యలు తీసుకుంటుందని, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టంపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, తద్వారా ప్రభుత్వ సేవలు వినియోగించుకోవచ్చు అని తెలిపారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే డబ్బులను ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఖర్చు చేయాలని, ఏదైనా సలహాలు సూచనల కొరకు అధికారులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని తెలిపారు. తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జాతీయస్థాయిలో జల సంరక్షణలో భాగంగా అవార్డు పొందిన జిల్లా కలెక్టర్ ను తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. వయోవృద్ధులను సత్కరించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లా కలెక్టర్ పై ప్రత్యేక పాట పాడి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# "ఆపరేషన్ చపుత్ర" 56 మంది యువకుల్ని పట్టుకుని కౌన్సిలింగ్

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి, నవంబర్,21)

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ పరిధిలో గురువారం రాత్రి, లోకల్ పోలీసులు, ప్రత్యేక దళాలు ఆపరేషన్ చపుత్ర కార్యక్రమాన్ని నిర్వహించి కాలనీలో, హోటల్, షాపుల ముందల, పబ్లిక్ ప్లేసుల వద్ద అనుమానాస్పదంగా గుమికూడి యువతీ%–%మహిళలకు అసౌకర్యం కలిగించేలా తిరుగుతున్న వారు నారాయణపేట నుండి 26, మక్తల్–18,మరికల్ –07, కోస్గి – 5 మంది మొత్తం 56 మంది యువకులను పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. అనంతరం వారందరికి మహిళల పట్ల గౌరవం, ఈవ్ టీజింగ్ %–% హరాస్మెంట్పై చట్టపరమైన శిక్షలు, బాధ్యతాయుత ప్రవర్తన, యువత భవిష్యత్తుపై ప్రభావం వంటి అంశాలపై యువతకు వారి తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో చైతన్యం కల్పిస్తూ, ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నేటి యువకులే రాబోయే భావితరాలకు బాటసారులని అలాంటి యువత నేడు అర్ధరాత్రి వరకు కాలనీలలో విచ్చలవిడిగా తిరుగుతూ దారిన పోయే వారిపై అనుచిత వాక్యాలు చేస్తూ తమ విలువైన బంగారు సమయాన్ని వృధా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత తమకున్న సమయాన్ని వృధా చేసుకుంటే భవిష్యత్తు అంధకారమవుతుందని కావున తమకున్న ప్రతి ఒక్క నిమిషాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగి సమాజంలో మార్పు తీసుకురావాలని కోరారు. జిల్లా పరిధిలో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృత్తమైతే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. అలాగే జిల్లా పరిధిలో మహిళల భద్రత మా ప్రథమ బాధ్యత%ొ% ఎవరి నుంచైనా వేధింపులు జరిగితే అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు యువకులు చట్టాన్ని గౌరవించి, బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై గమనిస్తూ ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఆపరేషన్ చపుత్ర లో పట్టుబడ్డ 56 మంది యువతకు ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించి కౌన్సిలింగ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతమైతే కేసులు నమోదు చేస్తామని అన్నారు.






Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955